సంపుటము 11, సంచిక 168

Regd H 45.. Estd, 1925.

గోలకొండ పత్రిక

హైద్రాబాద్ గురువారం 20 - 6 - 1957

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ

4 పేజీలు 7 నయా పైసలు

100603

నాగార్జున సాగరంలో కాకతీయ దేవాలయం

హైదరాబాదు, జూన్ 19

నాగార్జున సాగర్ డాంవద్ద త్రివ్వకాలలో అన్ని హంగులూగల ఒక కాకతీయ దేవాలయం కనిపించినదని కంట్రోల్ బోర్డు అడ్మినిస్ట్రేటర్ శ్రీ ఎస్ చక్రవర్తి నేడువిలేఖరులకు తెలిపారు ఆ దేవాలయానికి చేరువగా అశ్వమేధ యజ్ఞము జరిగే చెరువు ఉంది గుర్రం, మేకల అస్థి పంజరాలు కూడ అక్కడ కనిపించినవి సిద్ధార్థుని కంచు ప్రతిమ కూడ కనబడింది ఆ కాలంలో ఈ లోయలో ఒక టూలు పరిశ్రమ అభివృద్ధి చెందేదని గోచరిస్తున్నది ఈ అంశాలన్నీ బుద్ధునికి పూర్వ యుగంలోని ఆ నాటి నాగరికతను ప్రతిబింబిస్తున్నవి (యు పి ఐ)

హైద్రాబాద్ గోదాములలోని బియ్యంవిడుదల

హైద్రాబాద్, జూన్ 19

మణుగురు 16 చొప్పున చౌకధాన్యం డిపోలద్వారా ప్రజలకు సరఫరా చేయడానికిగాను తమ స్థానిక గోదాములలోనున్న 2,000 టన్నుల మధ్యరకం బియ్యాన్ని రాష్ట్రప్రభుత్వానికి విడుదలచేయడానికి భారత ప్రభుత్వం ఆమోదించినట్లు తెలుస్తున్నది సెంట్రల్ గోదాముల లోని కొన్ని బియ్యం మూడేండ్లనుండి నిల్వఉన్నట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది అందు కొంతభాగం చెడిపోయింది కూడా

ఈయేడు దేశమంతటా భారీఎత్తున 22 గోదాముల నిర్మాణం

అందు 2 ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పబడునని డా॥ దేశ్‌ముఖ్

రు. ౧౫ లక్షల ఖర్చుతో ఆగస్టులో రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఏర్పాటు

రాష్ట్రీ మంతటా 10 లక్షల టన్నులధాన్యాన్ని నిల్వచేసే 100 చిన్న గోదాముల నిర్మాణం

హైద్రాబాద్, జూన్ 19

కేంద్ర ప్రభుత్వ సహకారమంత్రి డా॥ పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ నేడిక్కడ విలేఖరులతో ముచ్చటిస్తూ ఈ సంవత్సరం 10 నుండి 20 వేలటన్నుల ధాన్యాన్ని నిల్వచేయగల 22 గోదాములను దేశమంతటా కేంద్రీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ నెలకొల్పగలదనీ, అందు రెండు ఆంధ్రప్రదేశ్‌లో ఉంటాయనీ అన్నారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో అట్టిగోదాములు 100వరకూ దేశంలో నెలకొల్పబడుతాయనీఅనగా 1962 నాటికి 30 లక్షలటన్నులధాన్యాన్ని నిల్వచేయడానికి అవకాశం కల్గుతుందనీ మంత్రి అన్నారు ఆంధ్రప్రదేశ్‌కు 10 కేటాయించబడుతాయి ప్రతి గోదాముకూ 15 లక్షలవరకూ ఖర్చవుతుంది

వ్యవసాయ రంగంలో సహకారోద్యమను విస్తరణను గురించి రాష్ట్రీ వ్యవసాయ, సహకార మంత్రులు తరచుగా చర్చించడానికి తాను వర్యటనలో, రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ నుండివదని మంత్రి అన్నారు

నేటి సాయింత్రం ఆయన రాష్ట్రీ సహకార మంత్రులు, సహకార ఉద్యమంతో సంబంధించి ఉన్న అనధికార ప్రముఖులతో రెండు గంటలపాటు సమావేశమైనారు ఆ తరువాత విలేఖరులతో ముచ్చటిస్తూ సహకార సంఘాలద్వారా రసాయనిక ఎరువుల పంపిణీకి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాట్లు చేయడం తనకు చాల సంతోషాన్ని కల్గించినదని ఆయనన్నారు

సహకార సంఘాలద్వారా పంపిణీ చేయదగ్గ వాటిలో ఎరువులు చాల మంచి పదార్థమని కేంద్ర ప్రభుత్వం అభిప్రాయ పడుతున్నదని మంత్రి అన్నారు

రైతుకు తగిన ప్రతిఫలం లభించేట్లు చేయడానికై కాటన్ గిన్నింగ్, ఆయిల్ క్రాసింగ్ టుబాకో మరింగ్ మున్నగు పరిశ్రమల్ని సహకార ప్రాతిపదికపై నిర్వహించాలని మంత్రి అన్నారు

రాష్ట్రీ కార్పొరేషన్

కేంద్ర గోదాముల కార్యక్రమం గాక రాష్ట్రానికే ఒక వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసి ఆంధ్ర ప్రదేశ్‌లోని ముఖ్యమైన మార్కెట్ ప్రదేశాలలో 100 గోదాములను నిర్మించి సుమారు 10 వేల టన్నుల వరకూ ధాన్యాన్ని నిల్వ చేయాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సంకల్పిస్తున్నట్లు డా॥ దేశ్‌ముఖ్ వెల్డించారు

ఈరాష్ట్రీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ స్థాపనకు రు 15 లక్షలుఖర్చవుతుంది అందు రు 7 5లక్షల్ని కేంద్రం భరిస్తుంది ఇది వచ్చే ఆగస్టులో ఏర్పడును ఐదు గ్రామాల సమురాయానికి ఒకటి చొప్పున ప్రారంభంలో 150 టన్నుల్ని నిల్వచేసే 65 గోదాములు నెలకొల్పబడుతాయి 20 మార్కెట్ కేంద్రాలలో 1000 నుండి 5000 టన్నుల ఉరవగల గోదాములు నిర్మించబడుతాయి.

ఉత్పత్తికేంద్రాలలోగాకవినియోగ కేంద్రాలలో పండ్లను నిల్వచేయడానికి భారత ప్రభుత్వంవద్ద చాల పథకాలున్నవని డా॥ దేశ్‌ముఖ్ అన్నారు గానుగలను ప్రోత్సహించడానికిగాను మూనెమక్కల్ మరింకగా ప్రోత్సహించరాదని భారతప్రభుత్వం సంకల్పిస్తున్నదని ఆయనన్నారు అయితే నిరుపయోగంగా చిక్కారు జిల్లాలోపడిఉన్న మూనెమిల్లులు స్థానిక సహకారసంఘం ద్వారా నడపించి చూస్తామని ఆయనన్నారు

డా॥ దేశ్‌ముఖ్ రేపు న్యూఢిల్లీకి బయలుదేరి వెళుతారు

(యు పి ఐ)

'మాయ'రోగానికి 22 గురి మృతి

పాలిగార్వాల్, జూన్ 19

ఎవరికీ అంతు పట్టని ఒక "మాయరోగం" వలన చిమోలి తాలూకా ఉర్గం పట్టిలో త్వరిత గతిని 22 గురు చనిపోయినట్లు శ్రీ ఎన్ ఎస్ ఖండారి' ఎం ఎల్ ఏ తెలియజేశారు'

ఈ మాయరోగానికి కారణం తెలియదనీ, దాని వ్యాప్తి ఎలా జరుగుతున్నదీ తెలుసుకోవడానికి తాను ఉర్గం వెడుతానని ఆయనన్నారు ఈ వ్యాధి నిరోధానికి తగుచర్యలు గైకొన వలసిందిగా శ్రీ ఖండారి ప్రభుత్వాన్ని కోరారు కూడ

మరి ముగ్గురి మృతి

ఢిల్లీలో శీత జ్వరం

న్యూఢిల్లీ, జూన్ 19

గత మూడు వారాలుగా భారత రాజధాని నగరంలో తిలయతాండవం చేస్తున్న ఇన్‌ఫ్లూయెంజా (శీతజ్వరం)కు నేడు మరో ముగ్గురు చనిపోయారు అవగా మొత్తం చనిపోయిన వారి సంఖ్య 8 కి పెరిగింది

శనివారంనుండి వ్యాధి తగ్గుముఖం పట్టినా మంగళవారం మళ్లీ విజృంభించినది ఆ రోజున 2,468గురికి కొత్తగా వ్యాధి సోకింది ఢిల్లీలో మొత్తం వ్యాధి సోకినవారి సంఖ్య 61,772 నిన్న 201 తీవ్రమైన కేసులు వివిధ ఆసుపత్రులలో చేర్చుకోబడినవి

సినీమాలు, పాఠశాలలు, కళాశాలలు మూసివేయాలనే నిబంధనల్ని సడలించరాదని ఆరోగ్యశాఖాధికారులు నిర్ణయించారు

హైద్రాబాద్ జూన్ 19

కేరళ గవర్నర్ డా॥ బూర్గుల రామకృష్ణారావు నేడు విమానంలో తిరువేంద్రంకు బయలుదేరి వెళ్లారు లేగంపేట విమానాశ్రయంలో విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ జె వి నర్సింగరావుప్రభృతులువీడ్కోలిచ్చారు

బొంబాయి శాసన సభలో ప్రతిపక్షం వాకౌట్

ద్విభాషా రాష్ట్రానికి ప్రాతి నిధ్యంవహిస్తున్న గవర్నర్ ప్రసంగ సందర్భంలో

బొంబాయి, జూన్ 19

గవర్నరు శ్రీ ప్రకాశ బొంబాయి శాసనసభ, కౌన్సిల్‌ల సంయుక్త సమావేశంలో ప్రసంగించడానికి వచ్చినప్పుడు సుమారు 150 మంది ప్రతిపక్షసభ్యులు వాకౌట్ జరిపారు.

"గవర్నర్ ద్విభాషా రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు మేము దానికి వ్యతిరేకం అందువలన ఆపదవిలోనున్న వ్యక్తిపట్ల ఎట్టి అగౌరవాన్నిచూపక వాకౌట్ చేస్తున్నాం" అని ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎస్ ఎం జోషి వాకౌట్‌చేసే ముందు ప్రకటించారు

సంయుక్త మహారాష్ట్రీ జిందాబాద్, మహాగుజరాత్ జిందాబాద్ అనే నినాదాలు సమితి మరియు మహాగుజరాత్ పరిషత్తు సభ్యులు వాకౌట్ చేస్తుండగా మిన్నుముట్టినవి

రేపు జరిగే డిప్యూటీ స్పీకర్ ఎన్నికకు శ్రీ దీనదయాల్‌గుప్త (కాం), నానిన్‌దాస్‌గాంధీ (సమితి) మధ్య పోటీ ఉంటుంది

నేడు అసెంబ్లీ స్పీకర్‌గా ఎన్నుకోబడిన ఆంధ్రుడు శ్రీ ఎస్ ఎల్ శీలంను అభినందిస్తూ ముఖ్యమంత్రీ చ్యవన్, ప్రతిపక్ష నాయకుడు జోషి ప్రభృతులు ప్రసంగించారు

గవర్నర్ శ్రీ ప్రకాశ తన ప్రసంగంలో సాధ్యమైనంతగా పరిపాలనలో ప్రాంతీయ భావల వాడకాన్ని పోత్సహించాలని రాష్ట్రప్రభుత్వం సంకల్పిస్తున్నదనీ ఈ విషయమై తగుచర్యల్ని సూచించడానికి త్వరలో ఒక కమిటీ నియమించబడగలదని ప్రకటించారు

అణుప్రయోగాల నిలుపుదల

సోవియట్ ప్రతిపాదన పరిశీలించదగినదని ఐక్

వాషింగ్టన్, జూన్ 19

అణుప్రయోగాల్ని తాత్కాలికంగా నిలిపివేయాలనీ సోవియట్ ప్రతిపాదనపరిశీలించదగినదేననీ అది ఆశాజనకమైన సూచనఅనీ ప్రెసిడెంట్ ఐసెన్‌హోవరు నేడిక్కడ పత్రికావిలేఖరుల గోష్ఠిలో అన్నారు

పరిపూర్ణంగా నిరాయుధీకరణ కార్యక్రమాన్ని అమలుజరపడంలో తొలిచర్యగా అణు ప్రయోగాలను తాత్కాలికంగా నిలిపివేయడానికి తగు ఏర్పాట్లు చేయబడవచ్చునని ఆశాభావాన్ని ప్రెసిడెంటు వ్యక్తం చేశారు

హైద్రాబాద్‌లో రాష్ట్రపతి మకాం

న్యూఢిల్లీ, జూన్ 19

రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ జూలై 16 వ తేదీన హైద్రాబాద్‌కు బయలుదేరుతారు

హైద్రాబాద్‌లో మూడు వారాల పాటు గడపిన తరువాత ఆయన తిరువేంద్రం (కేరళ) వెళ్ళి అక్కడ స్వాతంత్ర్య దినోత్సవాలలో పాల్గొంటారు

ఆగస్టు 15 సాయంత్రం తిరువేంద్రం నుండి మద్రాసు వెళ్ళి ఆ మరునాడు విమానంలో ఢిల్లీ వెళ్ళి ఆగస్టు 16 న 1857 స్వాతంత్ర్య సమర శతవార్షికోత్సవాలకు రాజధానిలో అధికారికంగా ప్రారంభోత్సవం చేస్తారు.

6 లక్షల టన్నుల బియ్యం నిల్వ

డెల్టాప్రాంతంలో వాగన్లుదొరకక చిక్కుబడి ఉన్నాయని ప్రభుత్వప్రతినిధి

హైద్రాబాద్, జూన్ 19

డెల్టాప్రాంతంనుండి రవాణాకు తగినన్ని వాగన్లు లేనందున సుమారు 6 లక్షలటన్నులబియ్యం చిక్కుపడిపోయినట్లు యీవేళ రాష్ట్రీ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలియజేశారు

సాధారణంగా డెల్టాప్రాంతంనుండి కలకత్తా మార్కెటుకు ఏటా ఐదారు లక్షలటన్నులబియ్యం పంపబడుతుంటుంది ఈసారి వాగన్లులేక ఆరవాణా జరుగలేదు రవాణాఏర్పాట్లను సరిచేయడానికి వ్యాపారస్తులు, రైల్వే అధికారులమధ్య ఒక యోజన ఆధికారికంగా వ్యవహరించడానికిగాను ప్రత్యేకాధికారిని విజయవాడలో ఏర్పరచవలసిందిగా భారతప్రభుత్వ ప్రాంతీయాహార డైరెక్టరుకోరారు

డెల్టా ప్రాంతంలో బియ్యంధరను బట్టి కలకత్తా మార్కెటులోధర ఉంటుందని ప్రభుత్వప్రతినిధి చెప్పారు డెల్టాప్రాంతంలో బియ్యం నిల్వఉండడం రవాణాసౌకర్యాలు లేకపోవడంవల్ల నగానిఅక్కడివ్యాపారులు ఎక్కువధరకోసం బియ్యాన్ని దాచిఉంచడంవల్లకాదని ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు వాగన్లులభిస్తే పేలిచిడన్న ధాన్యం రవాణాఅయ్యేదని ఆయనఅన్నారు

అయితే డెల్టాప్రాంతంనుండి బియ్యం ఆంధ్రప్రదేశ్‌లోనే కొరతగా ఉన్న మరికొన్నిప్రాంతాలకు తరలిస్తే బాగుండేదికదా అన్నప్రశ్నకాయన కలకత్తా మార్కెటువల్ల గిట్టుబాటయ్యేధర ఇక్కడకూడా పలికితేతప్ప ధాన్యంపంపడానికి డెల్టాప్రాంతం వ్యవసాయదారులు అంగీకరించరుకదా అన్నారు

ఆంధ్ర ప్రదేశ్‌లో 2 వేల టన్నుల బియ్యం నిల్వ

ఆంధ్రీ ప్రదేశ్‌లోని కేంద్రీగోదాముల్లో 2 వేల టన్నుల బియ్యాన్ని నిల్వఉంచవలసిందిగా రాష్ట్రీ ప్రభుత్వం కేంద్రీ ప్రభుత్వ ఆహార మంత్రాంగ శాఖతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నదని కూడా ప్రభుత్వ ప్రతినిధి నేడన్నారు కేంద్రమైతే రెండోరకం బియ్యం మణుగు 16 రూపాయలకు అమ్మడానికి సిద్ధంగాఉందట కాని అబియ్యం చాలా కాలం నిలవఉంచాలి కనుక వాడుకకు ఎనికిరాకుండాపోతాయోమోనని రాష్ట్రీ ప్రభుత్వం అనుమానిస్తున్నది ఇప్పటి నిల్వలనుండి మంచిరకం బియ్యానికి ఆ ధర యివ్వడానికి రాష్ట్రంఅంగీకరిస్తున్నదికూడా త్వరలోనే యీవిషయమై నిర్ణయం లభించగలదని తెలుస్తున్నది

ఆవిధంగా కేంద్రంనుండి బియ్యం లభిస్తే దాన్ని చవుకధరల దుకాణాలకు ఇవ్వడానికి రాష్ట్రం తలపెడుతున్నదని ప్రభుత్వ ప్రతినిధి అన్నారు

వేర్ హౌస్ కార్పొరేషన్

వ్యవసాయ ఫలసాయాన్ని నిర్వహించే నిమిత్తం రాష్ట్రీ వేర్ హౌస్ కార్పొరేషన్‌ను ఆగస్టులో ఏర్పాటు చేయడానికి తలపెడుతున్నట్లు కూడా నేడు ప్రభుత్వ ప్రతినిధి వెల్లడించారు కేంద్ర వేర్ హౌస్ కార్పొరేషన్ పద్ధతిమీదనే యిది కూడా ఏర్పాటు చేయబడుతుందట వాటా మూలధనం, అధికార అధికార డైరెక్టర్లు, కేంద్రప్రభుత్వ నామినీలు ఉంటారు ఈ వేర్ హౌస్ కార్పొరేషన్‌కోసం 1957-58 లో 15 లక్షలు కేటాయించబడ్డాయని కూడా ప్రభుత్వ ప్రతినిధి వెల్లడించారు కేంద్రప్రభుత్వం 7కన్నర

DIAL 5505 HANAGRAPH FOR GOOD PHOTOGRAPHS

ఉదారుడు!

జిగ్రూర్, జూన్ 19

ముగ్గురు పిల్లల తల్లి అయిన తన భార్యను, ఆమెప్రేమించిన యువకునికి ఇచ్చి భర్తయే వివాహ కాండను జరిపించిన సంఘటన ఇక్కడకు 40 మైళ్ల దూరంలో నున్న ఎడపిళ్ళై గ్రామంనుండి వినవస్తున్నది

వీరంతా హరిజనులు కొత్త వరుడు ఆమెకంటె వయస్సులో చిన్నవాడు పాతభర్త వివాహ మహోత్సవాన్ని జరిపించి "వధువు"ను ఆశీర్వదిస్తూ మళ్లీ ఆమె జీవితంలో మరోసారి భర్తను మార్చే అవసరం రాదనే ఆశాభావాన్ని వెలిబుచ్చాడు

తెలుగు టైపురైటర్ల పరిశీలన

స్పీకరుచే కమిటీ ఏర్పాటు

హైదరాబాదు, జూన్ 19

తెలుగుటైపు రైటర్లను పరిశీలించి ప్రభుత్వ పనులకు ఉపయోగించడానికై తగు మోడల్‌ను సూచించే నిమిత్తం ప్లానింగు మంత్రి శ్రీ వి బి రాజు అధ్యక్షుడుగా, ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చపల్లి సుందరయ్య డిప్యూటీ స్పీకర్ శ్రీ కొండాలక్ష్మణ్ శ్రీ సభ్యులుగా అసెంబ్లీస్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ఒక కమిటీని ఏర్పాటు చేశారు

'ఫ్లూ' వ్యాధికి వేక్సినేషన్

పూనాలో తయారు చేయబడుతున్న వైనం

న్యూఢిల్లీ, జూన్ 19

ఇన్‌ఫ్లూయెంజా వ్యాధిరోధానికి ముందు జాగ్రత్తగా ఉండే వేక్సిన్ చాల ఎక్కువగా తయారు చేయబడుతున్నట్లు యిక్కడొక అధికార ప్రకటనద్వారా తెలుస్తున్నది

పూనాలోని ఎఫ్ వైద్య కళాశాలలో దాన్ని ఉత్పత్తి చేయడానికి చర్యలు గైకొనబడినవి జూన్ 15 నుండియే అది తయారవుతున్నది అయితే అంటువ్యాధిగా ఫ్లూవ్యాపించినచోట్ల ఈ వేక్సిన్ ఉపయోగపడదు అది వ్యక్తులకు ఉపయోగపడడానికి ఎక్కించిన తర్వాత పదిరోజులు పడుతుంది

ఉత్సాహకరమైన వాతావరణం

శ్రీ రాజగోపాలాచారి వ్యాఖ్య

మద్రాసు, జూన్ 19

అమెరికా, రష్యాలు అణుప్రయోగాలన్నిటినీ నిలిపివేయడం విషయమై ఒప్పందానికి వచ్చిన వార్తను ఆహ్వానిస్తూ మూడో అగ్రరాజ్యమయిన బ్రిటన్ అడ్డుపడద నేఆశాభావాన్ని శ్రీ సి రాజగోపాలాచారి నేడు వ్యక్తపరిచారు

రాజాజీ యిలా అన్నారు "ఈ విషయంలో ప్రస్తుతం చాల ఉత్సాహకరమైన వాతావరణం ద్యోతకమవుతున్నది ప్రపంచంలోని మంచివారైన స్త్రీపురుషులంతా అణుప్రయోగాల్ని నిషేధించాలంటున్నారు అమెరికా, సోవియెట్ దేశాలు అలా అమోదించినవి బ్రిటన్‌కూడ అలా చేయగలదని ఆశిస్తున్నాను"

పారిశ్రామిక ఉత్పత్తి 38 శతి పెరుగుదల

తొలి పంచవర్ష ప్రణాళికలో

న్యూఢిల్లీ, జూన్ 19

ప్రథమ పంచవర్ష ప్రణాళికా కాలంలో పారిశ్రామిక ఉత్పత్తి 38 శతివరకూ పెరిగినట్లు అధికారికంగా అంచనా వేయబడింది

కేపిటల్ వస్తువుల ఉత్పత్తి 70శతి, ఇతర వస్తువులు, వినియోగ వస్తువుల ఉత్పత్తి 34 శతి పెరిగింది

పరిశ్రమలలో మొత్తం పబ్లిక్, ప్రయివేటు రంగాలు రు 291కోట్లను ఖర్చుచేసినవి అందు రు 233 కోట్లు ప్రయివేటు రంగానిది

పోస్టు ఆఫీసు సేవింగ్స్ వడ్డీ రేటు

అర్ధశతి హెచ్చింపు

న్యూఢిల్లీ, జూన్ 19

1957 జూలై 1 నుండి పోస్టుఆఫీసు సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్లలో వడ్డీ రేటును అర్ధశతి హెచ్చుచూ భారత ప్రభుత్వం నేడొక ప్రకటనచేసింది

అంతర్జాతీయంగా ప్రజాస్వామ్యశూన్యత

ప్రగల్భాలు పలికే కొన్ని రాజ్యాల తత్వాలపై హెల్సింకిలో నెహ్రూ విమర్శ

హెల్సింకి, జూన్ 19

ప్రజాస్వామ్యాన్ని గురించి ప్రగల్భాలు కొట్టుకొనే దేశాలు కూడా కొన్ని అంతర్జాతీయ రంగంలో ప్రజాస్వామ్యాన్ని అమలు జరపడం లేదని భారత ప్రధాని నెహ్రూ గతరాత్రి ఫిన్లండ్ రాజధానీ నగరం హెల్సింకిలో ఫిన్నిష్ ప్రధాని సుక్సెనైనెన్ కావించిన ప్రభుత్వ విందులో ప్రసంగిస్తూ హెచ్చరించారు.

"ప్రజాస్వామ్యమంటే ప్రతిపక్షాల విమర్శను వినాలి, ఒకొక్కప్పుడు ఆ విమర్శను గౌరవించాలి కూడా" అని నెహ్రూ అన్నారు ఫిన్నిష్ ప్రధాని తన స్వాగతోపన్యాసంలో భారతదేశం తటస్థంగా ఉందన్నందుకు సమాధానమిస్తూ ప్రధాని నెహ్రూ తటస్థమనే పదం యుద్ధకాలంలో పరిస్థితిని తెలిపేది ఇప్పుడు ఇండియా విధానం ఏకూటమిలోనూ చేరకుండా ఉండడమే అని స్పష్టంచేశారు ప్రతి దేశం ఇతర దేశాల సహాయ సహకారాలతో పనిచేయాల్సిందేనంటూ నెహ్రూ ఇందుకు పంచశీలానుగుణ ప్రవర్తనమే శరణ్యమన్నారు

ప్రధానినెహ్రూ తన ఉపన్యాసములో ఇంకా ఇలా అన్నారు

"దేశం విస్తీర్ణం, బలం ఎంత ఎక్కువైతే అంతభయంకూడా ఎక్కువౌతుంది ఈనాడు ప్రధానమైన శక్తులు రెండున్నాయి, అమెరికా-రష్యాలు! రెండూ పరస్పరం భయపడుతుంటాయి ఈ రకమైన భయోత్పాత పరిస్థితివల్ల ప్రపంచం బాగుపడదు నవ ప్రపంచంలో అనేకమైన మార్పులు సంభవిస్తున్నాయి మనమంతా మార్పు లయుగంలో ఉన్నాం అణ్వస్త్రయుగ పాంగణంలో కాలిడుతున్నాం ఈ పరిస్థితుల్లో జాగ్రత్తగా మెలగడం అవసరం

స్వాతంత్ర్య సముపార్జనానంతరం ఇండియా ఎన్నో ఆర్థికపు కష్టనష్టాలను ఎదుర్కొంటున్నది ప్రయత్నాలుచేసి, చేసి, తప్పులు తొలగించుకుంటూ సమగ్రస్థితికి చేరుకోవాలని భారతదేశం భావిస్తున్నది తుచ తప్పకూడని సిద్ధాంతాలు మాకు అవలంబనీయాలు కావు. ఆ సిద్ధాంతాలు కొన్నాళ్ళు పోతే ఎందుకూ పనికిరాకుండా తయారవుతాయి

ప్రధాని నెహ్రూ ఫిన్నిష్ ప్రభుత్వం చూపిన ఆదరానికి కృతజ్ఞత లర్పించారు

ఫిన్నిష్ ప్రధాని ప్రసంగం

ఫిన్నిష్ ప్రధాని విలెసుక్సైనెన్ నిన్నటి విందులో ప్రధాని నెహ్రూకు టోస్ట్‌ను ప్రతిపాదిస్తూ అంతర్జాతీయ వ్యవహారాలల్లో ఫిన్లండు, ఇండియాలమధ్య దృక్పథం ఒకే పాళీతి పడికమీద నిలుస్తున్నదన్నాడు గత యునో జనరల్ అసెంబ్లీలో చర్చించబడిన వివిధ సమస్యలపట్ల రెండు దేశాలూ ఒకే తీరుగా ఆలోచించి వాదించాయని ఆయనపేర్కొన్నాడు ఫిన్నిష్ ప్రధాని భారత ప్రభుత్వం అణ్వస్త్ర ప్రయోగాలమీద చూపుతున్న దృక్పథాన్ని అభినందించాడు భారత ప్రధానిగారు ఆయన ఎంతో ఆదరం వెల్లడించారు

ఉన్నత ప్రముఖులకే ఫ్లూవ్యాధి

హైద్రాబాద్, జూన్ 19

ఆంధ్రీ ప్రదేశ్ సహకార శాఖా మంత్రి నవాబ్ మహదీనవాజ్‌జంగ్‌కు ఫ్లూ వ్యాధిసోకింది

ఇటీవల విజయవాడ వెళ్లివచ్చిన ఆరోగ్యశాఖ డైరెక్టర్లు మే జర్ కె ఎస్ రావు, డాక్టర్ సి ఎల్ అహులువాలియాలకు ఫ్లూసోకి ప్రస్తుతంకొద్దిగా కోలుకుంటున్నారు

ఫ్లూతో మంత్రి గోపాలరెడ్డిగారు బాధపడుతున్న అంశంపాఠకులెరిగినదే

మరో 2 లక్షల ఎకరాల భూమిని సేద్యంచే సేఅవకాశం

నాగార్జున సాగర్ ప్రాజక్టు క్రింద సాధ్యమేమో పరిశీలించ డానికి కంట్రోలు బోర్డు నిర్ణయం

హైద్రాబాద్, జూన్ 19

నాగార్జునసాగరు ప్రాజక్టులోని ప్రధాన కాలువను 32 నుండి 138 వ మైలువరకూ విస్తరించి గుంటూరు, కర్నూలు జిల్లాలలో మరో రెండు లక్షల ఎకరాల భూమిని అదనంగా సేద్యానికి తేవడం సాధ్యమేమో పరిశీలించడానికి నాగార్జునసాగరు కంట్రోలుబోర్డు నిన్నటి సమావేశంలో నిర్ణయించినది

నాగార్జునసాగర్ కంట్రోలు బోర్డు 12 వ సమావేశం ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షతలో నిన్న "గ్రీన్ లాండ్సు" లో జరిగింది

ఆర్థిక మంత్రి శ్రీ బెజవాడగోపాలరెడ్డి, నేటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ జె వి నర్సింగరావు, రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావు, శ్రీ పి రామస్వామి (కేంద్ర ఆర్థిక శాఖ), శ్రీ కె ఎల్ రావు, (కేంద్ర వాటర్ పవర్ కమిషన్ సభ్యుడు) డాం మరియు కాలువల చీఫ్ ఇంజనీర్లు, బోర్డు కార్యదర్శి శ్రీ చక్రవర్తి హాజరైనవారిలో కలరు

ఇంతవరకూ జరిగిన కృషి ముందుగా సమీక్షించబడింది

రు 22 లక్షల ఖర్చుతో అల్వాలు మీదుగా నల్లగొండ డాం ప్రాంతంల మధ్య పక్కా రోడ్డును వేయాలని కూడ బోర్డు నిర్ణయించినది ఈ రోడ్డు వలన ప్రస్తుత సిమెంట్ రోడ్డులో ఇబ్రహీంపేట, దేవరకొండల మీదుగా 6 మైళ్లు కలసి వస్తుంది. రు. 40 లక్షల ఖర్చుతో దేవరకొండ రోడ్డుకు తారు పూయాలని ముందు సంకల్పించబడింది ఈ కొత్త రోడ్డు ఖర్చులో ప్రాజక్టు నిధి నుండి ఎంత వాడాలి రాష్ట్రీ ప్రభుత్వం ఎంత యివ్వాలి, ఆనే అంశం పరిశీలించ బడుతున్నది

బోర్డు సమావేశానంతరం కంట్రోలు బోర్డు అడ్మినిస్ట్రేటర్ శ్రీ చక్రవర్తి విలేఖరులతో ముచ్చటిస్తూ ప్రాజక్టుకు బడ్జెటులో ఎంత కేటాయించాలనే అంశం వచ్చే ఆగస్టులో పరిశీలించ బడునని, అప్పుడు లభించే డబ్బునుబట్టి దీనికి ఎక్కువ కేటాయించే ప్రశ్న పరిశీలించ బడుతుందనీ ఆయనన్నారు గత ఆర్థిక సంవత్సరాంతం వరకూ ఈ ప్రాజక్టులోని అన్ని పనులకూ రు 5.06 కోట్లు ఖర్చయింది ప్రస్తుత సంవత్సరపు ఖర్చుకు కేటాయించ బడిన 5 5 కోట్లలో ఏప్రిల్ మే నెలలో రు 75లక్షల ఖర్చయింది

డాం ప్రాంతంలో సంకల్పించబడిన వసతిగృహాలు 1200 లలో 755 నిర్మించ బడినవి సెంట్రల్ ఆఫీసు, హైస్కూలు, ఆసుపత్రి భవనాలు చాలవరకూ పూర్తయినవి

1300 కార్మిక గృహాలు నిర్మించబడినవి వాటిలో కార్మికులు ప్రవేశించారు మాచర్లనుండి డాంప్రాంతానికిగల హైటెన్షన్ లైన్ పూర్తయింది గతమార్చిలో అది ప్రారంభించబడింది మాచర్లనుండి డాంప్రాంతానికి నాల్గు మైళ్లవైలేలైను ఏర్పాటుచేయబడింది వచ్చే అక్టోబర్ నాటికి మొత్తంలైనంతా పూర్తవుతుందని ఆశించబడుతున్నది

కృష్ణానదిరోడ్డు పై వంతెన నిర్మాణం పని చాలవరకూ పూర్తయింది వచ్చే సెప్టెంబరు నాటికి అది ట్రాఫిక్‌కు తెరవబడుతుంది

మొత్తం 3,1000 అడుగులలో 2100 అడుగులవరకూ సదీర్ఘవ్వరం జరిగింది ఈ విషయమై అసలు పని జూలై 1న ప్రారంభమౌతుంది ఎడమ కాలువపై 6 మైళ్ళదీర్ఘవ్వరం కొనసాగుతున్నది ప్రధాన కాలువపై 31వ మైలువరకూ నివరణాస్థలమైన దర్యాప్తు పూర్తయింది

కుడికాలువపై 5 నుండి 16 మైలు వరకూ త్రవ్వకం పూర్తయింది 15వ మైలువరకూ త్రవ్వబడుతున్నది

బోర్డు తరువాతి సమావేశం వచ్చే ఆగస్టు 22వ తేదీన జరుగు ఎ

(యు పి ఐ)

కలకత్తాలో 109 ఫ్లూ మరణాలు

కలకత్తా జూన్ 19

నిన్నటి రాత్రివరకూ అందిన సమాచారాన్నిబట్టి కలకత్తా నగరంలో ఫ్లూ వ్యాధివలన నిన్న చనిపోయిన వారిసంఖ్య 9

కాగా నిన్నటివరకు మొత్తం ఈ వ్యాధికి బలియైనవారి సంఖ్య 109 కి చేరినట్లు తెలియవచ్చింది.

వేదాంతివర్ధనీ సంస్కృత విద్యాలయము

హైదరాబాద్, జూన్ 19

జూన్ 24 వ తేదీన సంస్కృత మహావిద్యాలయము ప్రారంభమగును 1-3 57జరిగిన మేనేజిమెంటు తీర్మాన ప్రకారము కొత్తగాచేరు విద్యార్థులు ఎంట్రెన్సుప్యాసయి కాలేజీక్లాసులలో చదువుటకుయోగ్యతకలవారు ఏ వర్గస్థులయినను జులై 1 తేదీలోగా చెప్పుకోబడుదురు ఎంట్రెన్సు క్రింది తరగతులకు యోగ్యులైన కొత్త విద్యార్థులకు ఈ సంవత్సరము బోర్డింగ్‌లో ప్రవేశమొసంగబడదు-

స్థానికంగా పని చేయుచున్న కౌన్సిల్ ఆఫ్ సంస్కృతఎక్యుకేషన్ క్రింది తరగతులకు కొన్ని పాఠశాలలు యేర్పాటు చేసినది. చందల్‌గూడ, పులిబండ ప్రాంతములవారు పై సంస్కృత కౌన్సిల్ వారికి వ్రాసి ఆ ప్రాంతములలో ఒక పాఠశాలను యేర్పాటు చేయించుకొని కాలేజీ క్లాసులకుతగిన యోగ్యత సంపాదించి ఈ మహా విద్యాలయములో కాలేజీ తరగతులలో చేరవచ్చును. యీ కాలేజీలో ఉస్మానియా యూనివర్సిటీ సిలబస్ ప్రకారం పాఠనక్రమం జరుగును ప్రత్యేకము ఏ మతమునకు గాని సంబంధించిన పాఠన క్రమము ఉండదు

భారత యువకులకు ఆహ్వానం

కోపెన్‌హాగన్, జూన్ 19

ప్రపంచమైత్రీసంస్థయొక్క జేనేవ విభాగము 1957 లో 3 నెలలపాటు డెన్మార్కులో గడుపుటకై 25 మంది భారతయువకులను ఆహ్వానిస్తున్నట్లు పండిట్ నెహ్రూకు ఒకలేఖ పంపారు అని నేడు ప్రకటించబడినది

ఈ లేఖ ప్రధాని ఇటీవలడెన్మార్కు పర్యటనలోనున్న సందర్భంలో అందజేయబడింది.

హైదరాబాద్‌లోని రాష్ట్ర కేంద్ర గ్రంథాలయానికి

1957 మే నెలలో మొత్తం 20,800 మంది పాఠకులు వచ్చారు వారికిమొత్తం 14928 పుస్తకాలు ఇవ్వబడినవి బాలల విభాగానికి మొత్తం 1990 మంది పాఠకులు వచ్చారు వారికి 1780 పుస్తకాలు ఇవ్వబడినవి. సభ్యుల సంఖ్య 660 సభ్యులకు జారీ చేయబడిన పుస్తకాలసంఖ్య 2446.

రు. 6/- లకు రిస్టువాచ్

15 జూలయిలు రిస్టువాచ్ గ్యారంటీ 10 సం॥ లు గలిగినట్టిది రు 6/- లకు లభించును. ఎక్కడా ఇంత చౌకగా దొరకదు మా వద్దనే దొరుకును. వైనుపద్ధతి గలదు

పోస్టేజీఅధికము, వెంటనేవ్రాయండి నచ్చనిచో వాపసు ఇవ్వబడును

VED & COMPANY
(G K H)
Roop nagar, DELHI-6

రిస్టువాచ్
రు. 6/- మాత్రమే.

15 జూలయిల్సు లో 5 సం॥ గ్యారంటి గలిగి గొలుసులో పట్టా రు. 6/- లు స్పెషల్ రిస్టువాచ్. పోస్టేజి రు 1-40 అధికము అంగీకరించినచో తక్కువ కాదను ఇవ్వబడును. ఈ క్రింద కోపన్ పూరించి పంపి ప్రతిపెట్టబడినది.

Indo Commercial Agencies
(G.P.H.) Faridabad (PF)

హేవళంబి నం॥ జ్యేష్ఠ బ॥ అష్టమి
తె 4-54 పూర్వా ప. 11-26
రా. వ 10-5 మొ॥ 11-51 వరకు.
త్రిలోచన గౌరీవ్రతము
1957 జూన్ 19 గురువారం.
శాలివాహనశకం తేది: (30-3-1879)

పెద్ద పొరబాటు

ఈ భూదానం, గ్రామదానం అని ఏవైతే నడుస్తున్నవో నా దృష్టిలో యివి ఆత్మదర్శనమునకు మార్గములు. మనం సాధారణంగా ఒక పెద్ద పొరబాటు అభిప్రాయంలో వుంటున్నాము ఒక దేహంలోనే మనం పరిమితమైవున్నామని భావిస్తున్నాము. సంసారాసక్తిగల ప్రాణులు ఈ దేహం యొక్క అనగా తమ దేహంయొక్క సుఖమే సుఖమని అనుకుంటున్నారు. దానికి సుఖం కలిగితే తమకు సుఖం. దానికి దుఃఖం కలిగితే తమకు దుఃఖం. ఇంతేనా కథ?

—వినోబా.

గోల్కొండ పత్రిక

పోస్ట్. నెం. 3280

1957 జూన్ 20

గురువారము

శ్రీ నెహ్రూ విదేశ పర్యటన

శ్రీ నెహ్రూ విదేశాలలో పర్యటన గావించుచున్నారు. సిరియా, డెన్మార్క్, ఫిన్లాండ్ దేశాలలో ఇప్పటివరకు శ్రీ నెహ్రూ పర్యటన గావించియున్నారు కామన్వెల్తు ప్రధానుల సమావేశములో పాల్గొనుటకు ముందు భారతప్రధాని ఇంకను మరికొన్ని దేశాలలో పర్యటన గావించగలరు. ఎక్కడికి వెళ్ళినను శ్రీ నెహ్రూకు బ్రహ్మాండమైన స్వాగతములను ఇచ్చుట జరుగుచున్నది. ఇది ప్రపంచ ప్రజలకు ఆయనమీద, అంతర్జాతీయరంగములో ఆయన ప్రాతినిధ్యమున పొందుచున్న ఆశయాలమీద. ఆ ఆశయాల సాధన కొరకు ఆయన గావించుచున్న కృషి మీద, గౌరవాదరాలకు నిదర్శనమని చెప్పవచ్చును. ఒకటి రెండు ప్రాంతాలలో మన దేశముమీద అనవసరముగా విద్వేషము వహించియున్న పొరుగు దేశమొకటి శ్రీ నెహ్రూ వ్యక్తిత్వమును అవమానపరచుటకొరకు కరపత్రాలు మొదలైనవానిద్వారా కొంత కుటిల ప్రయత్నము గావించుట శోచనీయము. ఈ ప్రయత్నాలు ఆ ప్రాంత ప్రజలు యెవరును హర్షించనందున సంపూర్ణముగా విఫలమైన సంగతి గమనించదగియున్నది. ఇటువంటి విద్వేషపూరితమైన కుటిల ప్రయత్నాలు ప్రపంచమును మోసగించజాలవను సంగతి యీ ప్రయత్నాలు గావించువారు గమనించుట అవసరము.

శ్రీ నెహ్రూ యీ దేశాలకు శాంతిదూతగా వెళ్ళియున్నారు కావున సహజముగా వారు తమ ప్రసంగాలయందును, సంభాషణలయందును విశ్వమానవ కల్యాణమునుగూర్చియే ముఖ్యముగా ప్రస్తావించుట జరుగుచున్నది. ఈ సమయముననే లండన్ నగరమున ఐక్యరాజ్య సమితి నిరాయుధ ఉపసంఘ సమావేశాలు జరుగుచున్నవి ఇందులో అమెరికా, రష్యా, ఇంగ్లండు, ఫ్రాన్సు, కనడా రాజ్యాలు సభ్యత్వము కలిగి యున్నవి. ఈ సంఘ సమావేశాలలో యుద్ధప్రమాద నివారణ, నిరాయుధీకరణ మరియు అణుశక్తిపై కంట్రోలు మొదలైన విషయాలనుగూర్చి చర్చలు జరుగుచున్నవి. ఈ చర్చల ఫలితము యెట్లుండునో చూడవలసియున్నది. ఈ సందర్భమున అయిరోపా ఖండమున పర్యటన గావించుచున్న శ్రీ నెహ్రూ యీనాడు ప్రపంచములో హైడ్రోజన్ బాంబు ప్రయోగాల వలన జరుగుచున్న ఘోర ఫలితాలను గూర్చి తమ ప్రసంగాలలో ప్రస్తావించుచు, అగ్రరాజ్యాలు అణుశక్తిని మారణ కార్యక్రమానికి వినియోగించుట సమంజసము కాజాలదని హెచ్చరికలు గావించుచున్నారు. ఒక పత్రికావిలేఖరుల సమావేశములో మాట్లాడుచు యీనాడు ప్రపంచములో వెనుకపడియున్న రాజ్యాలలో అభివృద్ధిచెందిన రాజ్యాలనుగూర్చి భయముకన్న యెన్నియో రెట్లు హైడ్రోజన్ బాంబుల ప్రమాదాల భయము యెక్కువగానున్నదని చెప్పిన సంగతి ప్రత్యేకముగా అగ్రరాజ్యాలు గమనించదగి యున్నవి. ఈ అణుబాంబుల ప్రయోగాల వలన చెలరేగు మృత్యుధూళి ప్రపంచ ప్రజల ఆరోగ్యముపైన చాల చెడ్డ ప్రభావము కలుగజేయుచున్నది. ఈ సత్యమును గమనించి, లండన్‌లో సమావేశమగుచున్న ఐక్యరాజ్యసమితి ఉపసంఘము వారు అణుఅస్త్రాల ప్రయోగాలను ఆపివేయుటనుగూర్చి ఒక అంగీకారానికి రావలెనని ప్రపంచములోని శాంతిప్రియులందరును కోరుచున్నారు.

శ్రీ నెహ్రూ తమ ప్రసంగాలలో పంచశీల సిద్ధాంతము ఒక్కటియే యీనాడు మానవ కల్యాణమును చేకూర్చగల మహత్తర విధానమని ఉద్ఘాటించియున్నారు. సైనికకూటాల వలన, రక్షణ సంధుల వలన, ఆయుధాల ఉత్పత్తివలన, అణుబాంబు ప్రయోగాల వలన ప్రపంచశాంతి సాధ్యము కాజాలదు; ప్రపంచశాంతికి సహజీవన విధానమొక్కటే శరణ్యము. అగ్రరాజ్యాలు చిత్తశుద్ధితో యీ సహజీవన విధానమును అవలంబించినప్పుడే, ప్రపంచములో శాంతివాతావరణము నెలకొనగలదు. ఇందుకు అనుగుణమైన హృదయపరివర్తనము అగ్రరాజ్యాలలో కలిగినప్పుడే, వారు చెప్పు ధర్మపన్నాలకు సార్థకత కలుగగలదు.

బియ్యం మండలం ఏర్పడ్డట్లయితే కేరళను కూడా చేర్చాలి

ఆంధ్రప్రదేశ్‌కు నష్టం ఏర్పడకుండా కొన్ని సూచనలు

సికింద్రాబాద్, జూన్ 19

ఆంధ్ర మద్రాసు, మైసూరు రాష్ట్రములలో బియ్యపు మండలము యేర్పాటు చేయవలెనను ప్రయత్నములో ఆంధ్రప్రదేశ్‌కు అనేక నష్టములు ఉన్నట్లు తెలియజేయబడుతున్నది.

ఆంధ్రమిగులు రాష్ట్రము గనుక బియ్యపు మండలము ఏర్పాటు వలన ఆంధ్రప్రభుత్వానికి ఈమిగులు మీద పట్టులేకుండా పోతుందనీ, ఆంధ్రలోని వ్యాపారులకు బెంగాల్, బీహార్, బొంబాయిలాంటి మార్కెట్టులు పోతాయనీ, చాలా తరుగు రాష్ట్రమైన ఆంధ్రదేశ నికరమయిన మార్కెట్టుగాఉండి కేరళ కూడడం వలన మన మిగులు బియ్యానికు మార్కెట్టు ఇంకా తగ్గుతుందనీ అవుతుందనీ చివరకు మద్రాసు, మైసూరు, వ్యాపారస్తులు ఆంధ్ర మార్కెట్టు పరులకు విక్రయించగల మెట్టుకు పరిస్థితులు దిగజారి పోతాయనీ హెచ్చరించడం జరుగుతున్నది.

అందుచేత ఈ బియ్యపు జోను ఏర్పాటు మనకు నష్టమేగాని లాభము లేదని శ్రీ బి సత్యానందంగారు మా కొక లేఖలో తెలియజరుస్తున్నారు బియ్యంమండలం ఏర్పాటు తప్పనిసరి అయినచో ఆంధ్రప్రభుత్వం బియ్యం జోనులో ఆంధ్ర, మైసూరు, మద్రాసులతో కేరళకూడా చేర్చబడాలని పట్టుపట్టాల్సి ఉంటుందని ఆయన సూచించారు.

మద్రాసు, మైసూరు, కేరళలకు తరుగును అంతను ఆంధ్రనుండే అడుగోవాలి వారు మరెక్కడ నుండి వారి బియ్యపు అవసరాలను (నడికు నుండి కూడ) పూరించుకొనడానికి అవకాశములేదని మరతు విధించాలనీ ఈ మండలములో బియ్యపు తరుగు విరూపడినదా, లేదా అను సంగతి తేల్చవలసినది ఆంధ్ర ప్రభుత్వము ఆంధ్ర బియ్యపు మార్కెటేగాని, ఇతరులు కాదని కూడా శ్రీ సత్యానందం తెలుపుతున్నారు.

ప్రపంచదేశాలమధ్య సహృదయత అవసరం

రష్యా గ్రంథ ప్రదర్శనను ప్రారంభిస్తూ రివెన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావు వివరణ

హైదరాబాద్, జూన్ 19

ప్రపంచ దేశాలన్నింటి మధ్య సానుభూతి పూర్వకమైన అవగాహన తత్వం ఏర్పడాలంటే ఆయా దేశాల మధ్య పరస్పర విధానాలను అవగతం చేసుకోడానికి తగిన సహృదయత అవసరమని నిన్న సాయింత్రం ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో రష్యా పుస్తక ప్రదర్శనకు ప్రారంభోత్సవం జరుపుతూ రాష్ట్ర రివెన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావు అన్నారు.

అన్నిదేశాల మధ్య భావాల్లో కృత్రిమత్వం చోటరికం ఉండరాదనీ, విదేశాల వారిని తమదేశ పర్యటనలకు రానివ్వడంలో నిబంధనలు ఉండరాదనీ కూడా కళా వెంకట్రావు సూచించారు సాంస్కృతిక వ్యవహారాలకు సంబంధించినంత వరకు 'ఇనుపతెర' అంటూ ఉండవలసిన అవసరంలేదని శ్రీ వెంకట్రావు తెలిపారు. రాజకీయాలు కాల్పనికమైనవి. కాని సంస్కృతికి యావజ్జీవితపు విలువ ఉంటుంది. రామాయణ మహాభారతాలు శతాబ్దాలనాటి వైనప్పటికీ ఈనాటికీ అనంతమైన విలువను కలిగిఉన్నాయని కళా వెంకట్రావు పేర్కొన్నారు.

భారత దేశంలో ద్వితీయ విప్లవం సాగుతున్నది. భావి భారత వైభవోన్నతి మీదనే విప్లవ విజయం ఆధారపడి ఉందన్నమాట విజ్ఞానానికి భాగోళి కావధులుగాని జాతి అవధులుగాని లేవు. లక్ష్యసిద్ధికి యీ పుస్తక ప్రదర్శనం లాభించేట్లయితే తప్పక ఆహ్వానింప వలసినదే అని కళా వెంకట్రావు రష్యాగ్రంథ ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ కావించిన ఉపన్యాసంలో అన్నారు.

ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి యీ ప్రదర్శనాన్ని ప్రారంభింప వలసియుండి. కాని ఆయన అనారోగ్యంవల్ల రాలేక పోయారు. నీల్లగదిలో కాలుజారి పడినందున ఊజానికి తగిలిన దెబ్బకు చెందిన అనారోగ్యంనుండి ముఖ్యమంత్రి క్రమంగా కోలుకుంటున్నారు-

ఇండో సోవియట్ సాంస్కృతిక సంఘం అధ్యక్షుడు శ్రీ వి. శెట్టిగారి, ఇండియాలోని రష్యా వ్యాపార ప్రతినిధి వర్గానికి చెందిన ఎ. వోబకోస్కీలు అతిథులను ఆహ్వానించారు- ఉభయ దేశాలమధ్య పరస్పర సాంస్కృతిక స్నేహ సంబంధాలనాయన కోరారు.

"రష్యా తన నూతన వ్యవస్థను ఏర్పరచుకున్నాటి తీరులోనే లేదు. ఎక్కువగ ఇతర దేశాలనుండి విశేషాలు నేర్చుకోడానికి పూనుకొంటున్నది. ఆ విషయం యీ ప్రదర్శనంద్వారా మీకు అవగతం కాగలదు- ప్రపంచ దేశాలకు సంబంధించిన క్లాసికల్ గ్రంథాలన్నీ పాతవైనా క్రొత్తవైనా రష్యాలో ప్రచురింప బడుతున్నాయి" అని శ్రీ శెట్టిగారి తెలియబరిచారు.

ఎం.ఏ, ప్రాచ్యభాషల పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, జూన్ 19

గత ఏప్రిల్‌లో జరిగిన ఎం ఏ (ప్రీవియస్, ఫైనల్) ఉర్దూ-కన్నడ భూగోళ శాస్త్రాల పరీక్షల ఫలితాలు దిగువ ఇస్తున్నాం-

ఎం. ఏ. ఫైనల్

ఉర్దూ

ప్రథమ తరగతి మెరిట్ వారీగా 297, 296.

మూడవ తరగతి. 298.

కన్నడ:

ప్రథమ తరగతి మెరిట్ వారీగా 303 304 301 మూడో తరగతి 302. భూగోళం ప్రథమ తరగతి మెరిట్ వారీగా 405 406 407 404 403.

ద్వితీయ తరగతి. 398 399 400 401 402 మరియు 408.

మూడో తరగతి 409.

ఎం ఏ. ప్రీవియస్

కన్నడ.

104 5 6 7 9 10 మరియు 13

జాగ్రఫీ.

245 నుండి 256వరకు 258మరియు 260

సంస్కృతంలో బి ఓ ఎల్

ద్వితీయ శ్రేణి 5 6 9 12.

తృతీయ శ్రేణి. 1 2 3 4 7.

10 వ నంబరు విద్యార్థి. 1, 2 గ్రూపుల్లో ఉత్తీర్ణులయ్యారు

సంస్కృతంలో డి ఓ. ఎల్.

ద్వితీయ శ్రేణి 3 4 6 12 13.

తృతీయ శ్రేణి. 1 2 7 9

10, 11 నంబర్ల వారు కంప్లీటు చేశారు.

తెలుగులో డి ఓ. ఎల్.

ప్రథమ శ్రేణి: 27 టి నరసింహాచార్యులు.

ద్వితీయ శ్రేణి 22 23 24 28 31 32 34 35

తృతీయ శ్రేణి 17 33 35.

గ్రూపుల్లో ప్యాసయిన వారు: 18 (హిం-సం), 26 (సం-సాహి), 30 (హిం-సం)

సంస్కృత ఎంట్రెన్స్

ప్యాసైనవారు 1 2 3 4 5 6 8 9 10 11 12 17 18 26 27.

తెలుగు ఎంట్రెన్స్

ప్యాసైనవారు 33 36 37 39 40 41 42 43 44 45 46 47 49 50 51 52 53 55 58 59 60 62 64 65 67 68 70 71 72 73 74 76 77 78 79 81 82.

హిందీ ఎంట్రెన్స్

ప్యాసైనవారు 83 85 86 87 88 89 90 91 92 93 94 95 96 98 99 100 1 2 5 7 10 11 12 13

ఉర్దూ ఎంట్రెన్స్

ప్యాసైనవారు 117 18 19 20 22 23 24 25 27 28 29 31 32 33 34 35.

కర్నూలు హోటల్లో గ్రామపంచాయతీ అధ్యక్షుని హత్య

కర్నూలు, జూన్ 19

ప్రొహిబిషన్ కొట్టూరు గ్రామ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఎం. నారాయణరెడ్డిని యీనాటి వారు జామున ఎవరో నిద్రిస్తున్న సమయంలో పిస్తోలుతో కాల్చి చంపారు.

జిల్లా పోలీసు సూపరింటెండెంటు హత్యజరిగిన ప్రాంతానికి వెళ్ళిచూసి దర్యాప్తు ప్రారంభించారు.

జడ్చెర్ల ప్రమాదంలో 5 లక్షల క్లెయిమ్సు మంజూరి

కార్యాలయ నిర్వహణలోను, ఖర్చులోను జనగామ విచారణకన్న ద్విగుణమైన పొదుపరితనం

హైదరాబాదు, జూన్ 19

జడ్చెర్ల రైలు ప్రమాదంవల్ల నష్టపడినవారి క్లెయిమ్సును విచారించేందుకు ఏర్పాటు చేయబడిన క్లెయిమ్సు కమిషనర్ శ్రీ బల్వంతరావు ఘాటే యీనెల మొదటి వారంలో తమ పని పూర్తి కావించారు.

క్లెయిమ్సు కమిషనర్ ముందుకు మొత్తం 192 దరఖాస్తులు చేరాయి. తమ బంధువులు చనిపోయినందున నష్ట పరిహారం కోరుతూ పెట్టుకోబడిన 11 దరఖాస్తుల్లో నలుగురికి రు. 13700 ఇప్పించబడినవి, మిగిలిన దరఖాస్తులు త్రోసి పుచ్చబడ్డాయి. ప్రమాదంవల్ల నష్టపడిన విషయాన్ని తెలుపుకుంటూ ఆస్తి నష్టాన్నిగూర్చి 149 క్లెయిమ్సురాగా 130 దరఖాస్తుల విషయంలో రు. 475222-12 2 లు నష్ట పరిహారంగా యిప్పించ బడింది 17 దరఖాస్తులు త్రోసిపుచ్చబడ్డాయి, 1 దరఖాస్తు ఉపసంహరించుకోబడినది; మరొకటి ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు నివేదించబడింది. 19 దరఖాస్తులు తమకు గాయాలు తగిలాయనీ ఆస్తి పోయిందనీ వచ్చాయి. ఒకటి తప్ప అన్నిటినీ విచారించి రు 17985-5-0 లు ఇప్పించబడింది ఇక ఆస్తి నష్టానికి మాత్రమే సంబంధించిన 13 క్లెయిమ్సులో 11 దరఖాస్తుదారులకు 3830-4 6 లు ఇవ్వబడ్డాయి, రెండు త్రోసివేయబడ్డాయి

క్లెయిమ్సు కమిషనర్ కార్యాలయం చాల పొదుపుగా నిర్వహింపబడింది. 5 గురు క్లర్కులు పనిచేశారు, (వీరిలోనే ఒక సూపరింటెండెంటు కూడా). 8 నెలలు యీ విచారణ సాగింది. జనగామ ప్రమాదానికి చెందిన క్లెయిమ్సు కమిషనర్ కార్యాలయం 14 నెలలపాటు 15 మంది క్లర్కులతో నడిచింది. అప్పుడు రైల్వే లాయర్ల క్రింద నే 72705-5 0 లు ఖర్చయింది ఈ మారు రెండుకేసుల విషయంలో మాత్రమే రైల్వే లాయర్లు అనుమతింపబడ్డారు. వారికి రు 175 లు మాత్రమే ఇవ్వబడ్డాయి ఇక కార్యాలయం ఖర్చుల క్రింద అప్పుడు 8 వేలు ఖర్చయితే యిప్పుడు రు. 500 ఖర్చయ్యాయి.

జనగామ ప్రమాదంలో క్లెయిమ్సు క్రింద 7 న్నర లక్షలు ఇప్పించబడ్డాయి; జడ్చెర్ల ప్రమాదం క్లెయిమ్సు క్రింద 5 లక్షల 10 వేలు మాత్రమే ఇప్పించబడ్డాయి.

శబ్దానుశాసనాంధ్ర భాషా నిలయము

40 వ వార్షికోత్సవము

వరంగల్, జూన్ 19

శబ్దానుశాసనాంధ్ర భాషానిలయ 40 వ వార్షికోత్సవం 23 జూన్ ఆదివారము సాయంత్రం గం॥ 5లకు ప్రభుత్వోన్నత పాఠశాల ముట్టెవాడ, వరంగల్‌లో జరుగును. డా॥ టి. యస్. మూర్తి స్వాగతోపన్యాసమిత్తురు. విద్యామంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభి రామారావు ఉత్సవంను ప్రారంభిస్తారు సభలకు శ్రీ దేవులపల్లి రామానుజరావు అధ్యక్షత వహిస్తారు. కార్యదర్శి నివేదిక అనంతరం శ్రీ కాళోజి రామేశ్వర్ రావు శ్రీ డాక్టర్ దివాకర్ల వెంకటావధానిగార్లు ప్రసంగిస్తారు. శ్రీ వానమామలై వరదాచార్యులు శ్రీ గార్లపాటి రాఘవరెడ్డిగార్లు కావ్యగానం చేస్తారు కుమారి విజయలక్ష్మి బృందంవారి భరతనాట్య ప్రదర్శన ఉంటుంది ఎన్నికలు, అధ్యక్షునితీర్మానములు- కృతజ్ఞతల అనంతరం ఉత్సవం ముగుస్తుంది.

కర్నూలులోని ఒక హోటలులో శ్రీ నారాయణరెడ్డి బసచేసి ఉన్న గదిలో ఈ హత్యజరిగింది. నేరస్తుడు పరారీలో ఉన్నాడు-

లేఖావళి

బేసిక్ ట్రైనింగ్ ఉపాధ్యాయుల శిక్షణకాలము

ఆర్యా!

సెకండరీ గ్రేడ్ బేసిక్ ట్రైనింగ్ పాఠాధ్యాయుల శిక్షణ ఇంతకు ముందు రెండు సంవత్సరముల శిక్షణగా యుండెను. కాని అది ఈ సంవత్సరము ప్రభుత్వము ఆర్డర్ ప్రకారము 'ఒక సంవత్సరము మాత్రమే యని ప్రకటింప బడెను. కాని ఇంతకు ముందు శిక్షణ పొందుచున్న ఉపాధ్యాయులు 1956-58 వరకని మొదలు ప్రకటింప బడినందున కోర్సువేరైనా క్రొత్తగా వచ్చే ఉపాధ్యాయుల తోటిగనే శిక్షణ పొందవలసి వచ్చినది,

రెండు సం॥లు ట్రైనింగ్ పొందుచున్న ఉపాధ్యాయులు మొదటి సం॥ లోనే సగము కోర్సు అయిపోయి యుండును. అలాంటప్పుడు కోర్సు వేరే అయినగాని అనవసరముగా ఇప్పుడువచ్చి ఒక సం॥ శిక్షణ పొంది పూర్తిచేసుకొని పోవుచున్న ఉపాధ్యాయుల వెంబడే పంపిండడము సమంజసముకాదు. 1957-58 వరకు శిక్షణ పొందుచున్న ఉపాధ్యాయుల శిక్షణ నామమాత్రమునకే ఒక సం॥ కాని వారు జూలైలో వచ్చి ఏప్రిల్ మాసము ప్రారంభములోనే తమ శిక్షణ పూర్తిచేసుకొని పోవుదురు, ఈ లెక్కను బట్టి చూడగా వారి ట్రైనింగ్ కాలము పది మాసములే, పదిమాసములలో పూర్తియగు ట్రైనింగ్‌ను ఇంతకు ముందు ఒక సం॥ శిక్షణ పొందిన ఉపాధ్యాయులకుకూడ వారి సిలబస్ చేరేయని అనక మిగతా కోర్సును తొందరగాపూర్తిజేసి అక్టోబర్ మాసములో వారి పరీక్షలు జరిపింపగలరని వీరి ఉపాధ్యాయుల తరఫున ప్రభుత్వమువారిని ప్రార్థించుచున్నాను.

ఇట్లు
యల్. జంగయ్య
కల్వకుర్తి

తెలంగాణా ప్రాంతంలో గొల్లల పరిస్థితి

ఆర్యా!

తెలంగాణ ప్రాంతంలో సుమారు (15) లక్షల గొల్లలు నివసించుచున్నారు వారి ముఖ్య జీవనోపాయము గొర్రెల పెంపకము మరియు ఉన్ని పరిశ్రమ మాత్రమే కొందరు గొల్లలు వ్యవసాయముకూడ చేయుచున్నప్పటికిని కులవృత్తి జరుగుచునే యుంటుంది

ప్రభుత్వము ఉన్ని పరిశ్రమ ఎక్కువ చేయుటకు సహకార సంఘాలు స్థాపించి ఉన్నతదశకు తీసుకవచ్చుచున్నది- ఉన్ని అభివృద్ధి కాని కారణమేమనగా గొర్రెలు మేపుటకు తీవ్ర ఒంజరు భూములులేక ఆహారం చిక్కక మరియు వాటికి వచ్చే అకస్మాత్తు మరణం.

కావున ప్రభుత్వము శాసనప్రకారము (100) ఎకరములకు (10) ఎకరముల పచ్చికబైళ్ళు వదలి గొర్రెల పెంపకానికి ప్రభుత్వం ఋణాలు యిచ్చి గొర్రెల పి పకం అభివృద్ధి చేసి పారిశ్రామికులకు ఉన్ని సరఫరాకు తగు ఏర్పాట్లుచేసి దళారీదారులకు



"ఇన్ ఫ్లూయెంజా"

ఈ అంటువ్యాధి నుండి రక్షింపబడుటకు భద్రతా చర్యగా "జిందాతిలస్మాత్" ను తడవ తడవకు వాసన చూడండి. "టి" లేక పాన్ బీడాలో దీని కొన్ని చుక్కలు వాడుడు గొంతు మరియు వక్షముపై జిందాతిలస్మాత్ మర్దించండి.

ఈ ప్రపంచ వ్యాప్త వ్యాధినుండి రక్షింపబడుటకు ఇట్టి సమయమున ఒక జిందా తి ల స్మా త్ ఉల్లప్పుడు మీవద్ద నుంచుకొనుట గొప్ప తనము గదా?

కావున నేడే

ఒక జిందాతిలస్మాత్ సీసాను

ఏ దుకాణము నుండైనను పొందు నపుడు నక్లీదా? నికరమైనదా? తెలిసికొని పరీక్షించు కొనండి నక్లీ మందు కొని అనారోగ్యము పాలు గాకండి.

అనేక కొత్త రకాల సర్కులు

ఉలెన్ సూటింగ్, ట్వీడ్స్, గ్యాబర్డీన్, సర్జ్, రేయాన్ షార్క్‌స్కిన్, బుష్‌షర్టింగులు, సిల్కు షర్టింగులు. మరియు బెంగ్లూర్, బనారస్ సిల్కు జార్జట్ ఫ్యాన్సీ అన్ని రకాల చీరెలు.

బ్లౌజు పీసులు,

సరియైన ధరలకు దొరుకగలవు

1936 ప్రజాసేవలో పాల్గొన్న

ఆర్. పెంటోజి క్లాత్ మర్చంట్

పత్తర్‌గట్టి (ఫోన్ నెం 4769) హైద్రాబాదు

గొప్ప వేలం అమ్మకము

నగర కేంద్రమునగల ఎ సి గార్డ్స్ పైఫాబాదులో శ్రీ ఎస్ జి దస్తగిర్, ఛార్టర్డ్ అకౌంటెంట్ బంగ్లా ప్రక్కన (స్థలవైశాల్యము 5048 చ గ) తోట అందులో అందమైన బంగ్లాగలట్టి దానిని 1957 జూన్ 22 వ తేదీ సా॥ 4-30 గం॥ వేలంవేయబడును ఈ బంగ్లా మాజీ వైస్ డిప్యూటీ కమిషనర్ కెప్టెన్ ఎమ్ పెచ్ రావ్ పోరుగారిది వీరు కెనడా వెళ్ళుచున్న సందర్భమున వేలం జరుపబడుచున్నది

కరపత్రములు పంచిపెట్టబడుచున్నవి

జె. మూసా అండ్ సన్స్

ఆక్షనీర్స్ దివాన్‌దేవిడి, హైద్రాబాద్ 2

ఫోన్, నెం, 5111

రేడియో

హైద్రాబాద్

జూన్ 21, శుక్రవారం

411 0 మీటర్లు (730 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్(రి), కార్యక్రమ వివరణ 7-00 తె-వా, 7-15 శిష్టు శ్రీరామ శాస్త్రి వీణ (విజయవాడనుండి రిలే), 7 45క-వా, 8-00 ఆం వా, 8.15 హిం- వా, 8-30 అబీద్ హుస్సేన్ ఖాన్ (రి), 8 45 అహ్మద్‌రషీద్ ఘజల్, 9 00 వ్రసార సమాప్తి.

మ॥12 30భజన్‌మాలా(రి) 12 50 మ-వా, 1 00 స్త్రీసంసార్ (హిందీ ఉర్దూ), 1-45 సారంగి (రి), 1 50 తె-వా, 2 00 వ్రసార సమాప్తి

సా॥ 5 30 టి-ఎస్- తారాదేవి భజన్, 5-45 హిందూస్థానీ సంగీత పాఠం, 6 00 స్థానిక వార్తకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ఘుల్ మొయినుద్దీన్ సారంగి రాగ్ దుర్గ, 6 30 గ్రామసీమ ఆరోగ్య విషయములపై శ్రోతల ఉత్తరాలకు జవాబులు, గీతావళి ఉపద్రష్ట కృష్ణమూర్తి, వార్తలు, అభిప్రాయములు బజారుధరలు, వాతావరణం, 7-00 తె వా, 7-15 గ్రామసీమ అల్లరి మనుష్యులు వ్రసంగం, గీతావళి ఉపద్రష్ట కృష్ణమూర్తి, 7-30 ఎ- నారాయణ అయ్యర్. గోటువాద్యం (మద్రాసు నుండి రిలే), 9-00 ఆం-వా, 9 15 ఉ-వా, 9-30 సుగమసంగీత్ (ఎ-రి) 9-50 కమలాబాయ్ పోత్ దార్: రాగ్‌శుద్ధ కల్యాణ్ విలంబిత్ (ఏక్ తాల్), ద్రుత్ (తీన్ తాల్), 10-30 వ్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

6-30 శుభోదయం (ఎ. రి) 6 35 వ్రసార విశేషాలు 6 40 భక్తిరంజని నిలయ విద్వాంసులు (ఎ రి), 7- 00 తె- వా, 7 15 శిష్టు శ్రీరామశాస్త్రి వీణ 7- 45 గాంధీదర్శ- భజనావళి 8- 00 ఆం. వా, 8- 15 హిం. వా, 8-30 వ్రసార సమాప్తి.

మ॥ 1-00 గీతమంజరి (రి) 1-30 గీతమంజరి (రి), బిన్నిల్లా, బృందం శహనాయ్ 1- 40 హిం. వా 1 50 తె వా, 2 00 క్లారినెట్. నిలయ విద్వాంసుడు 2 30 వ్రసారసమాప్తి.

సా॥ 5- 30 కుంకలగుంట లాల్ సాహెబ్. నాదస్వరం 6-00 స్థానిక వ్రకటనలు, వాతావరణము 6- 05 వ్రాంతీయ వార్తలు 6- 15 గ్రామస్థుల కార్యక్రమము పీలాటి రేపు పాట ముచ్చటలు శ్రీ ధర్మము ద్రావిడ వ్రసంగము ఎమ్ వి. కమల వీణావాద్యము ఇది విన్నారా? 7 00 తె. వా, 7- 15 గ్రామస్థుల కార్యక్రమము రంగులరాట్నం 7-30 ఎ. నారాయణ అయ్యర్. గోటువాద్యం (మద్రాసునుండి రిలే) 9 00 ఆం. వా, 9- 15 మహా కావ్యాలు నాటిక రచన ఆర్ దివ్యప్రభాకర్ 9- 30 గీతమంజరి (రి), 10- 00 శిష్టు శ్రీరామశాస్త్రి వీణ 10- 30 వ్రసార సమాప్తి.

మంచిర్యాలలో శీతజ్వరం

మంచిర్యాల, జూన్ 19

ఏడెనిమిది రోజుల క్రితం నుండి మంచిర్యాలలో దాదాపు యిరవై మందికి శీతజ్వరంసోకి బాధపడుచున్నారు. పది పన్నెండు వేల వ్రజలుగల మంచిర్యాల పట్టణములో దవాఖాన ఉండికూడా వ్రస్తుతం మూడు మాసములనుండి డా॥ లేనందునమందులు దొరకక బాధపడుతున్నారు ఇక్కడ వైద్యేట్ డాక్టర్లు కూడా అంతగా లేరు. కావున వైద్య శాఖాధికారులు వెంటనే ఇక్కడికి డాక్టర్‌ను పంపించే ఏర్పాటుచేసి వ్రస్తుతం వ్యాపిస్తున్న యీ శీతజ్వరాన్ని అరికట్టేందుకుగాను శుద్ధతీసుకోగలందులకు ఇక్కడి వ్రజలుకోరుచున్నారు జిల్లా ఫారెస్టు ఆఫీసర్‌కు యీ శీతజ్వరంతగిలి మూడు నాల్గురోజులనుండి బాధపడుచున్నట్లు తెలుస్తున్నది

లారీబోల్తాపడి ఇరువురు మనుష్యుల దుర్మరణం

మంచిర్యాలనుండి నిర్మల్‌పోయే రోడ్డు వైలింగాపురం అను గ్రామ సమీపంలో ఒక లారీ బోల్తాపడి 15వ తేదీన ఒక క్లీనర్ ఒక ప్యాసింజర్ చనిపోయినారు ఏడు,ఎనుముది మందికి గాయాలు తగిలినవి

కైలాస మహామండప స్థాపన

బందరు, జూన్ 19

ఆంధ్ర ప్రదేశమునుండు విజయవాడ (విజయవాడ) సమీపమున (బందరు, చిలకలపూడి) కీరపండి క్షేత్రములో శుక్లనామ సం॥ శ్రీ పాండురంగ భగవంతుడు ప్రత్యక్షమగుటయు, అప్పటి నుండి యీ క్షేత్రము భూలోక వైకుంఠమని ప్రఖ్యాతిగాంచి, అఖిల భారతీయులచే మాన్యత పొందుచుండుటయు, యీ క్షేత్రములో గత 1955 సం॥ నందు సహస్రకోటి శ్రీ విఠల నామజపయజ్ఞము, రుద్రయాగము, విష్ణుయాగము, దోసయజ్ఞములు 108 దినములవరకు చాతుర్వర్ణ్యముల వారికి అఖండ అన్నదాన సమేతముగా మహావైభవముతో జరుగుచున్నవి. ఇప్పుడీ కీరపండి క్షేత్రము భూకైలాసమని అఖిల భారతీయులచే మాన్యత పొందగల 'సహస్రలింగ కైలాసమండపము' నల్లరాతితో నిర్మించబడుచున్నది ఈ మండపమునందు స్థాపింపబడు విగ్రహములు శిల్పకళాకౌశలముతో అతిమనోహరముగా నుండును ఈ మండపమునందు స్థాపింపబడు సహస్రలింగములు, విగ్రహములు మొదలగునవి తమ తమ పేర్లతో స్థాపించుటకు దాతలు విరాళములనిచ్చుచున్నారు మండప నిర్మాణము త్వరలో సంపూర్తియగును విరాళములిచ్చిన వారి పేర్లు శిలాశాసనమునలిఖింపబడును. ఇందు స్థాపింపబడు సహస్రలింగములు, విగ్రహములు మొదలగు వాటి వివరములు యీక్రింద తెలుపబడుచున్నవి

ఈ మండపమునందు నెయ్యిశివ లింగములు స్థాపింపబడును. ఒక్కొక్క లింగస్థాపనకు కట్టడము వగైరాలతోసహా రు 116 లు అగును. సహస్రలింగములుకాక అష్టోత్తర శతలింగములు 108 స్థాపింపబడును. ఒక్కొక్క లింగస్థాపనకు రు 232లుఅగును మధ్యలో కైలాస మహాలింగము స్థాపింపబడును కాశీవిశ్వనాథ మహాలింగస్థాపనకు రు. 2,000 లు అగును ఇందుకుగాను శ్రీయుత చెలుపూతి కేదారిగారు, వరంగల్ బి రాశి మిచ్చిరి శివపట్టాభిషేక మూర్తి స్థాపనకు రు 1000 లు అగును. శ్రీయుత కొత్తపల్లి బాపిరాజుగారి ధర్మపత్ని శ్రీమతి అప్పల నర్సయ్య మ్మగారు, పాలకోడేరు, బి రాశి మిచ్చిరి పార్వతీస్థాపనకు, రు 500 లు అగును శ్రీయుత క్రొత్త పల్లి శ్రీకృష్ణంరాజుగారి ప్రపౌత్రులు శ్రీయుత రామవర ప్రసాదరాజు గారు, కొత్తపేట వాగ్దానము చేసిరి విఘ్నేశ్వర స్థాపనకు రు 500 లు అగును మండపములో గోడకు ఏకాదశ రుద్రులు 11 విగ్రహములు స్థాపింపబడును ఒక్కొక్క విగ్రహ స్థాపనకు రు-500లు అగును ద్వాదశ ఆదిత్యులు 12 విగ్రహములు స్థాపింపబడును. ఒక్కొక్క విగ్రహస్థాపనకు రు 250లు అగును. నవగ్రహస్థాపనకు రు 1500లు అగును. (యిందుకుగాను శ్రీయుత మసికొండ వెంకట నరసింహంగారు, బెజవాడ వాగ్దానము చేసిరి) సప్తమాతృకుల స్థాపనకు రు 1500లు అగును. (యిందుకుగాను శ్రీయుత రుద్రరాజు రామరాజుగారు పోడూరువి రాశిమిచ్చిరి) అష్టదిక్పాలకులవిగ్రహములు ఒక్కొక్క విగ్రహ స్థాపనకు రు 200లు అగును నంధులు 12 స్థాపింపబడును ఒక్కొక్క నంది స్థాపనకు రు. 500 లు అగును. సింహములు 8 స్థాపింపబడును ఒక్కొక్క విగ్రహస్థాపనకు రు- 200 లు అగును, మార్కండేయాది మహాభక్తుల విగ్రహములు, ఒక్కొక్క విగ్రహ స్థాపనకు రు 500 లు అగును. కామధేనువు స్థాపనకు రు- 250 లు అగును కల్పవృక్ష స్థాపనకు రు- 250 లు అగును ఐరావత స్థాపనకు రు 500లు అగును- ద్వారపాలకుల విగ్రహములు జతకు రు- 1000లు అగును

ఈ కైలాసమండపము తయారైన వెంటనే యిందు స్థాపన జరుగును ఈ సహస్రలింగ స్థాపనసందర్భమున 'రామకృష్ణ హరినామ జపయజ్ఞము' చతుర్వర్ణముల వారికి అన్నదాన సమేతముగా 21 రోజులు మహావైభవముతో జరుగును యీ సందర్భమున దోసయజ్ఞము, కూష్మాండ యజ్ఞము, రుద్రయాగము, విష్ణుయాగములు మహావైభవముగా జరుగును

హైద్రాబాద్ బట్టల వ్యాపారస్థుల సంస్థ సర్వసభ్య సమావేశం

ఆఫ్‌జల్‌గంజ్ లోని సంస్థ కార్యాలయంలో 22వతేదీన జరిగినప్పుడు ఆంధ్రప్రదేశ్ జనరల్ అమ్మకపు పన్ను చట్టంఫలితాలనుసమీక్షిస్తుంది

నిశ్శబ్ద ప్రాంతం

హైదరాబాద్, జూన్ 19

ఈనెల జూన్ 25వ తేదీ నుంచి ఉస్మానియా జనరల్ ఆస్పత్రి ముందు భాగములో గల ప్రాంతము, నది వరకుగల రోడ్డుతో సహా 'నిశ్శబ్ద ప్రాంతం'గా పోలీసు కమీషనర్ ప్రకటించారు ప్రజలూ, మోటార్లు, సైకిళ్ళు, సైకిలు రిక్షాలు, ఇంకా ధ్వనిచేసే సిగ్నలులు, హారనులు, గాంగులు, గంటలు, లేక యితరులకు వినిపించుటకై చేయబడే ఇతర ధ్వని వర్గీకరణలుగల వాహనాలను వినియోగించేవారూ, యీ విషయం గమనించాలని విజ్ఞప్తి చేయబడుచున్నది

ఆసుపత్రికి తూర్పు వైపునగల గేటునుండి వాహనాల రాకపోకలు నిషేధింప బడినవి. ఆసుపత్రిలోనికి వెళ్ళగోరే వాహనాలు, పెస్కుటకు, తిరిగి వచ్చుటకు కూడా పడమటి భాగంలో సుఖవ్యాధుల చికిత్సాకేంద్రం వద్దగల గేటును వినియోగించుకోవాలి

ఈ ప్రకటనలోని నిషేధాలను ఉల్లంఘించినవారు పోలీసుయాక్టు ప్రకారం శిక్షార్హులగుదురు

జనగామ తాలూకా మాగాణి పంట ఎన్నికలు

జనగాము, జూన్ 19

నారాయణపురము గ్రామములో బుస్సారి సోమోజీగారి ప్రాంగణములో 14వ తేదీన జరిగిన పంటవేళానికి శ్రీశాపురము రాజేశ్వర్‌రావు అధ్యక్షతవహించారు. పరిపాటిగా నమావేళములో మరార జాతీయుల విద్య, సాంఘిక, ఆర్థిక సమస్యలపై అధ్యక్షులు మాట్లాడిరి అటుతర్వాత శ్రీ పెర్వారం జగన్నాథరావు మాట్లాడుచు "ఈ నాడు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ మువారు వెనుకబడిన తరగతుల వారికి అందించు సహాయమును సక్రమంగా వినియోగించుకొని నటి ఆర్థిక సమానత్వ పోరాటములో భాగస్వాములు కావలెనని కోరిరి. తర్వాత శ్రీ కొడగాని గోపోజీ మాట్లాడుచు నేడుకూడా సంఘములో ఓడుదుడుకులు కన్పించుచున్నందుకు తమ విచారమును వ్రకటించుచు సర్వేరమే సాంఘిక మార్పుల ద్వారా సంఘమును సరిదిద్దవలెనని కోరుచు, అది మాతృసంస్థయైన కాంగ్రెసు ద్వారా సాధింపబడునని తమ విశ్వాసమును వ్రకటించిరి ఈ క్రింది కార్యవర్గము ఏకగ్రీవముగా ఎన్నుకోబడినది.

అధ్యక్షులు కొడగాని గోపోజీ, ఉపాధ్యక్షులు.- సి. బాలాజీ, ప్రధాన కార్యదర్శి గాజులపాటి లక్ష్మణజీ, సహాయ కార్యదర్శి - లడే నర్సోజీ కోశాధికారి:- పేర్వారం సంజాజీ తాలూకా ఆర్గనైజర్ నకాటిపీరోజీ, మరి 15 గురు కార్యవర్గసభ్యులు.

వినయాశ్రమ పథకాలకి, శే. చలపతికి జోహార్లు

వినయాశ్రమం, జూన్ 19

వినయాశ్రమం ధర్మకర్తలు 12వ తేదీన సమావేశమై ఇదివరకు ఆప్తులుగాను కార్యదర్శిగాను ఉండి చేసిన అపూర్వసేవా సహాయములకు కీ॥ శే॥ నేతి వెంకటాచలపతికి జోహార్లు తెలుపుతూ యిప్పుడు నేతి వెంకటేశ్వర్లు శ్రీ శంకర్‌ప్రసాద్ కె వైద్యనాథన్ గార్లను ఆప్తులుగా ఎన్నుకొనిరి కె వైద్యనాథన్‌గారిని చలపతిగారి స్థానే ఆశ్రమ కార్యదర్శిగా ఎన్నుకొనిరి

కీర్తిశేషులు కొండా వెంకటప్పయ్య పంతులు, టంగుటూరి ప్రకాశం పంతులు, నేతి వెంకటాచలపతి, శిరం సుబ్బారావుగారి పేర్ల శ్రీ తిలక్ జాతీయ నవీన విద్యాలయము (శీర్పూరు)లో 4 బహుమతులు ఇచ్చుటకునూ తీర్మానించిరి.

పోలెండులో మావ్ సేటుంగ్ టిటోల పర్యటన

వార్సా జూన్ 19

చైనా అధ్యక్షుడు మావ్ సేటుంగ్ పోలెండ్ దేశానికి యీనెల 20వ తేదీన పోలెండ్ పర్యటనపై వస్తారని పోలిష్ ఉపప్రధాని జెనాన్‌కోవ్‌స్కీ ప్రకటించాడు యుగోస్లావియా అధ్యక్షుడు జోసెఫ్ బ్రోజ్ టిటో కూడా త్వరలో పోలెండ్ వస్తాడట

పైంచి ఆర్థిక ప్రతినిధి వర్గం గౌరవార్థం పోలెండ్ ప్రభుత్వము జరిపిన విందు సందర్భంగా యీవిషయం ఉపప్రధాని వెల్లడిస్తూ తేదీలు మాత్రం చెప్పలేదు.

నేటి బంగారుధరలు

గుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంట్

టెలిఫోన్ నెం. 4941

(కల్దారు రేట్లు)

హైద్రాబాద్, 19 6-56

120 శేర్ల వల్లా ఒక్కంటికి

దొడ్డబియ్యం	51 8 0 55 0-0
సాంబర్లు కొ॥	57-8 0 60-0 0
సాంబర్లు కొ॥	65 0 0 68 0 0
నూకలు	44 0-0 39 0 0
వరంగల్ సాం॥కొ॥	69 8 0 70-8 0
కందులు పెద్దవి	46 8 0 47 0-0
కందులు చిన్నవి	42 0-0 43 0 0
మినుములు	
పెసలు	42-0-0 42-8 0
పెల్లం	36 0 0 43-0 0
తెల్లజొన్నలు	44-0 0 52 0-0
పచ్చజొన్నలు	41 0 0 42 8 0
మిరపకాయలు	120 0 0 130 0 0
పసుపు	43-0 0 49 0-0
పెసళ్ళు	48-0-0
ఉల్లిగడ్డ కొత్తది	17-0-0 22 8-0
చింతపండుకొత్తది	33-0 0 40-0 0
తెల్లనువ్వులు	100 0-0 120-0 0
బోధన్ శక్కర (నం॥ 13)	106 0 0
పెద్దకందిపప్పు	62 0 0
చిన్నకందిపప్పు	57-0-0 60 0-0
శనగపప్పు	5 -8 0
పెసరపప్పు	64 0 0 67 0 0
మినుపప్పు	90-0 0 93 0 0
లంకపిండి	50 0-0 52 0 0
ఆముదాలు	65 0 0

12 శేర్ల మణుము

అల్లం	1 4 0 1-12 0
యెల్లిగడ్డ	4 8 0 6 8 0
వల్కునూని	16 14 0
ఆలుగడ్డ	4-0 0

40 శేర్ల మణుము

నెయ్యి	120-0 0 135 0 0

ఈ ప్రకారం యీరోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

పండి బంగారుధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

కిర్దంబర్ బజార్.

టెలిఫోన్ నెం. 4890

హైద్రాబాదు, జూన్ 19

బంగారం	105-0 0
అశోకచీపులు	105-8-0
నవరను	71-0.0
పండి 100 తు॥కి.	182 0 0
చిల్లర	1-13 9

ఉభయ పి.సి.సి.ల లీనీకరణ

జులై 14 న సంయుక్త సమావేశం

హైద్రాబాద్ జూన్ 19

హైద్రాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ మరియు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీల సంయుక్త సర్వసభ్య సమావేశము జులై 14వ తేదీ ఉదయం 9 గంటలకు గాంధీభవన్‌నందు జరుపబడి ఉభయ పి-సి సి- ల లీనీకరణ జరుపబడును

ఈసంయుక్త సమావేశమున అధ్యక్షుని ఎన్నిక ఇతర కార్యాలయాధికారులు మరియు ఎ ఐ సి సి- నియమావళి మార్పుల ప్రతిపాదనలకు గాను విచారణసంఘముల ఏర్పాటు మున్నగునవి జరుగుతాయి. పి సి సి ల లీనీకరణ నియమావళికిగాను శ్రీ కళా వెంకటరావు, శ్రీ జె వి. నరసింగరావు, శ్రీ కె బ్రహ్మానందరెడ్డి, శ్రీ బి జనవరాజు మరియు శ్రీ ఎన్- నరోత్తమరెడ్డి గారలతో ఒక కమిటీ నియమించబడును.

సెంట్రల్ రైల్వే

ఖాండ్వా- హింగోలి మీటర్ గేజి రైల్వేలింక్ ప్రాజెక్టుకు చెందిన ఖాండ్వా- తాకల్ సెక్షన్ ప్రారంభం

ఖాండ్వా- హింగోలి మీటర్ గేజి రైల్వే లింకునందు ఖాండ్వా- తాకల్ సెక్షనులో మోర్డా అండ్ తాకల్ అను రెండు కొత్త స్టేషనులు, ప్రయాణీకులు మరియు వారి లగేజీలు మరియు అన్ని విధములైన కోచింగ్, చిన్నబరువులు అండ్ వాగన్ లోడ్లులో గుడ్సు రవాణా, (ఆహారపదార్థములు, గుఱ్ఱములు, పెద్దజంతువులు అనగా ఒంటెలు, ఏనుగులు చక్రములు గల శకటములు, మోటార్లు మున్నగునవి తప్ప) కొఱకు తెరువబడినవి

ఈ క్రింది వేళలప్రకారము 1, 2, 3 తరగతులు గల ఒక మిక్స్డ్ రైలు ఇరువైపుల ప్రతిరోజు నడుచును.

నె 589 డౌన్ మిక్స్డ్	స్టేషన్		నె 590 అప్ మిక్స్డ్.
గం ని			గం ని
10- 10 బయలుదేరు వేళ	ఖాండ్వా	చేరుట	14- 00
10- 46 చేరుట	మోర్డా	బయలుదేరుట	13- 22
10- 56 బయలుదేరుట	,,	చేరుట	13- 12
11- 40 చేరుట	తాకల్	బయలుదేరుట	12- 25

ఈ సందర్భములో కావలసిన ఇతర వివరములు డివిజనల్ సూపరింటెండెంట్, సెంట్రల్ రైల్వే, భూసావల్ లేక చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్, సెంట్రల్ రైల్వే, బాంబె, వి టి వారి నుండి పొందవచ్చును.

ప్రజలకోరికపై రేపు సా॥ 7-0 గం॥ నుండి తిరిగి తెరపైకి తేబడుచున్నది.

మహత్తర సన్నివేశములతో ప్రతివారిని ఆకర్షించు

అన్నపూర్ణ వారి

దొంగరాముడు

[తెలుగు]

తా॥ నాగేశ్వరావు, సావిత్రి, రేలంగి, జమున, ఆర్. నాగేశ్వరరావు

సాగర్ టాకీస్

హైద్రాబాదు.

ఆల్ ఇండియా ఫిల్మ్ కార్పొరేషన్ విడుదల

(Trupix)

రేపే విడుదల.

క్రిష్ణ

(చార్‌మినార్ దగ్గర, హైద్రాబాద్)

శ్రీ ధనశాయ్ ఫిల్మ్స్ వారి

తా॥ జానకి, జగయ్య, గిరిజ, రేలంగి, గుమ్మడి, చదల

రాయల్ చిత్ర రహల

హైద్రాబాదు సికింద్రాబాదు హైద్రాబాదు

రోజు 2 ఆటలు 7-0 మరియు 10-0 గం॥

చౌదరి వరంగల్

Lima నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్

16 వ మహత్తర వారము

గురుదత్ వారి

ప్యాస

జమ్ ఖుద్ అజంతా

హైద్రాబాదు, సికింద్రాబాదు.

మరియు లక్ష్మి నాందేడ్.

Trupix రూపమ్ పిక్చర్స్ విడుదల

12 వ మహత్తర వారము.

ప్రేక్షకులచే అద్భుతముగా పొగడబడుచున్న ఉత్తమ కథానిక.

అంజలి పిక్చర్స్

సువర్ణ సుందరి

(తెలుగు)

తా॥ అంజలి, నాగేశ్వరరావు, రాజసులోచన, రేలంగి గిరిజ, సూర్యకళ, గుమ్మడి

రమల్ ప్రాంతీయుల కోరిక మేరకు

హైద్రాబాదు ఆంధ్రకూ త్రవ్వబడుతున్నది

Trupix అన్న పను బోర్డు తరువాతి స్టూడియోలో కట్టి

ఆగస్టు 22వ తేదీన జరుగు

(యు పి ఐ)

కు 5,00 కోట్లు ఖర్చుఅంది

ప్రస్తుత సంవత్సరపు ఖర్చులు కేటా

ఉస్మానియా విశ్వవిద్యాలయం

వివిధ కోర్సులలో ప్రవేశానికి సూచనలు

హైద్రాబాద్, జూన్ 19

ఉస్మానియా విశ్వవిద్యాలయం క్రింద కళాశాలల్లోనివివిధకోర్సుల్లో చేరదలిచినవారికి మార్గదర్శకంగా యీదిగువ వివరాలు యివ్వబడుతున్నాయి

ప్రియూనివర్సిటీకోర్సు ప్రియూనివర్సిటీ కోర్సులలో ప్రవేశంకొరకు దరఖాస్తులు స్వీకరించుటకు చివరిరోజు 1957 జూన్ 21 వ తేదీ శుక్రవారం ఆ తేదీఅనంతరం వచ్చుదరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లో నూ స్వీకరించబడవు హెచ్ ఎస్ సి పరీక్షలోగాని లేదా దానితో సమానంగా పరిగణించబడిన పరీక్షలోగాని ఒకేఛాన్సులో ఉత్తీర్ణులై ఆ పరీక్షలోవచ్చిన మొత్తం మార్కులలో నూటికి 25 వంతులమార్కులు పొందినవారుమాత్రమే ఈకోర్సులో ప్రవేశానికి అర్హులు. ఇతరరాష్ట్రాలకు సంబంధించిన అభ్యర్థులు పై షరతులను పూర్తిచేయడంతోపాటు వారి రాష్ట్రంలో యూనివర్సిటీ కోర్సులలో ప్రవేశానికి అర్హులై వుండవలెను

యూనివర్సిటీ కళాశాలలోగాని లేక అనుబంధ కళాశాలలోగాని జూనియర్ ఇంటర్మీడియేటు తరగతులు వుండవు

ప్రిఫెషనల్ తరగతి ఈక్రింది కళాశాలలలోమాత్రమేఈ తరగతులు వుంటాయి

1 నిజాంకళాశాల, హైదరాబాద్ 2 మహిళాకళాశాల, హైద్రాబాదు, 3 సైఫాబాదు సైన్స్‌కళాశాల, హైద్రాబాదు, 4 మహబూబ్‌కళాశాల, సికింద్రాబాదు 5 ఆర్ట్సుసైన్స్ కళాశాల, వరంగలు

ప్రిప్రొఫెషనల్‌కోర్సులో చేరదలిచే అభ్యర్థులు సైకళాశాలలలోమాత్రమే దరఖాస్తులు పెట్టుకోవలెను ఈవిశ్వవిద్యాలయపు ప్రియూనివర్సిటీ పరీక్షలోగాని లేక దానితోసమానంగా పరిగణించబడిన పరీక్షలోగాని ఉత్తీర్ణులైనవారికిమాత్రమే ఈ కోర్సులో ప్రవేశం లభించగలదు దరఖాస్తులు చేరవలసిన చివరిరోజు 1957 జూన్ 25 వ తేదీ మంగళవారం ఆతేదీ అనంతరం వచ్చుదరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించబడవు

[illegible] కోర్సు

[illegible] ప్రవేశానికి, ఈవిశ్వవిద్యాలయపు ఇంటర్మీడియేటు పరీక్షలోగాని లేదా దానితో సమానంగా పరిగణించబడిన పరీక్షలోగాని ఉత్తీర్ణులైనవారు పాతనిబంధనలనుసరించి అనుమతించబడుతారు దరఖాస్తులు చేరవలసిన చివరిరోజు 1957 జూన్ 25 వ తేదీ మంగళవారం

- మూడుసంవత్సరాల డిగ్రీకోర్సు, బి ఏ, బి ఎస్ సి బి కాం

ఈ విశ్వవిద్యాలయపు ప్రియూనివర్సిటీ పరీక్షలోగాని లేక దానితో సమానంగా పరిగణించబడిన పరీక్షలోగాని ఉత్తీర్ణులైనవారు ఈ కోర్సులలో ప్రవేశానికి అనుమతించబడతారు దరఖాస్తులు చేరవలసిన చివరిరోజు 1957 జూన్ 25వ తేదీ మంగళవారం ఆ తేదీ అనంతరం వచ్చు దరఖాస్తులు ఎట్టి పరిస్థితులలోనూ స్వీకరించబడవు

వృత్తికళాశాలలు - (ఇంజనీరింగ్, వ్యవసాయం, పశువైద్యం లా ఎడ్యుకేషన్

ఈ విశ్వవిద్యాలయపు ఇంటర్మీడియేటు, పరీక్షలోగాని లేక దానితో సమానమైన పరీక్షలోగాని ఉత్తీర్ణులైన వారికి ఈ కళాశాలలో ప్రవేశం ఇవ్వబడుతుంది దరఖాస్తులు చేరవలసిన చివరిరోజు 1957 జూన్ 25 వ తేదీ మంగళవారం ఆ తేదీ అనంతరంవచ్చు దరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించబడవు

ఇంజనీరింగు, వ్యవసాయం, పశువైద్యకళాశాలలలోని మొత్తంసీట్లలో నూటికి 25 వంతులసీట్లు మరాట్వాడా ప్రాంతంనుంచివచ్చు విద్యార్థులకొరకు 15 వంతుల సీట్లు కర్నాటక ప్రాంతానికి చెందిన విద్యార్థులకొరకు ప్రత్యేకించబడగలవు

రెండవసంవత్సరంఇంటర్మీడియేటు తరగతి - ఇంటర్మీడియేటు పరీక్ష ఆప్షివేయబడినప్పటికి విద్యార్థుల సాకర్యార్థం ఆర్ట్స్, సైన్స్, కామర్స్‌లలో రెండవ సంవత్సరం ఇంటర్మీడియేటు తరగతులు ఈ సంవత్సరంవరకు నిర్వహించబడగలవు గత సంవత్సరం హాజరీ పూర్తిచేయజాలని విద్యార్థులు నిర్ణీతప్రమాణంలో హాజరీ పూర్తిచేసికొనుటకు ఈ తరగతులలో ప్రవేశం ఇవ్వబడగలదు ఈ విశ్వవిద్యాలయంచే ఇటీవల నిర్వహించబడిన ఇంటర్మీడియేటు పరీక్షలోతప్పిన విద్యార్థులు తిరిగి తరగతులలోచేరి చదవవలసివస్తుంటే వీటిలో చేరవచ్చును ఈతరగతులు సిటీకళాశాల ఇంటర్మీడియేట్ సైన్స్ - వారంగల్ కళాశాల - ఇంటర్మీడియేట్ ఆర్ట్సు [illegible] కళాశాల-[illegible] కామర్సు కళాశాలలు, [illegible] రాజ్యాలు సభ్యత్వము

Indo Commercial Agencies
(G.P.H) Faridabad (PB)

సమైక్య నిరాయుధీకరణ సమాఖ్య ఏర్పాటు

టోకియోలో కృశ్చేవ్ వివరణ

టోకియో, జూన్ 19

సోవియట్ యూనియన్, చైనా, ఇండియా, జపాన్, తటస్థ సోషలిస్టు దేశాలతో కూడిన సమైక్య నిరాయుధీకరణసమాఖ్యను ఏర్పాటుచేయాలని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి నికితాకృశ్చేవ్ సూచించాడు

జపాన్ వార్తా పత్రిక 'అర్గ' మేనేజింగ్ ఎడిటర్ హియూహిరోకాతో మూడున్నర గంటలపాటు జరిపిన ఇంటర్వ్యూలోయీసూచనను కృశ్చేవ్ తెలిపినట్లు నేడు ప్రకటింపబడింది

సమాఖ్యలోని సభ్యరాజ్యాలన్నీ శాంతియుత పద్ధతులనే అనుసరిస్తామని అణ్వస్త్రాలనునిషేధిస్తామనీప్రతిజ్ఞ గైకొనాలని కృశ్చేవ్ అన్నాడు

జపాన్‌లో శాంతి ఉద్యమంమందకొడిగా ఉన్నందుకు కృశ్చేవ్ మందలించాడు ఎప్పుడు నిరాయుధీకరణకు కొత్త సూచనలు రష్యాకావించినా పాశ్చాత్య రాజ్యాలు కొత్త నిబంధనలు కొత్తఆక్షేపణలూ తెలుపడం పదిపాటి అయినట్లు కృశ్చేవ్ అన్నాడు

ఏఒక్క వర్గంనుండి అణ్వస్త్ర ప్రయోగ నిరోధం జరిగినా పరిస్థితి విషమిస్తుందనీ కాబట్టి రెండువర్గాలూ ఒక్కసారిగా ఆ నిషేధాన్ని అమలు జరుపాలనీ కృశ్చేవ్ అన్నారు

ఆర్. టి. డి. బస్సులు : 'ఫ్లూ'

హైద్రాబాద్, జూన్ 19

జంటనగరాల్లో ఫ్లూవ్యాధివ్యాప్తి అధికంగా ఉన్నట్లు తెలుస్తున్నందున బస్సులలో సాధ్యమైనంతగా రద్దీ తగ్గించడానికి ఆర్ టి డి వారు ప్రయత్నించాలని సూచించబడుతున్నది

ఉభయ నగరాలలో తిరిగే బస్సుల సంఖ్యను అధికంచేసి సీట్లనంబరుకు మించి బస్సులలో ప్రయాణికులను అధికంగా ఎక్కించుకొనే అలవాటును ఫ్లూ వ్యాధి ఉధృతం తగ్గేవరకైనా ఆపివేయవలసి ఉంటుందని భావించబడుతున్నది

కేరళ అసెంబ్లీ నేటితో వాయిదా

రాష్ట్రమంతటా తీవ్రవేగంతో ఫ్లూ వ్యాప్తి

త్రివేంద్రం, జూన్ 19

అప్రోప్రియేషన్ బిల్లుమీదఓటింగ్ తీసుకున్న తర్వాత కేరళ అసెంబ్లీ సమావేశం రేపు 20 వ తేదీన వాయిదావేయబడుతుందని స్పీకర్ ప్రకటించారు

రాష్ట్రంలో ఫ్లూవ్యాధి వ్యాప్తివల్ల ఏర్పడిన తీవ్రత దృష్ట్యా ప్రభుత్వ పక్షనాయకులితోను, ఇతర ప్రతిపక్ష నాయకులతోను చర్చించిన తరువాతనే యీనిర్ణయం గైకొనబడినట్లు ఆయన తెలిపారు

కేరళ రాజధానీ నగరంలోనూ జిల్లా ప్రాంతాలలో కూడా ఫ్లూవ్యాధి యథావేగంతో వ్యాపిస్తూనే ఉంది మొత్తం త్రివేంద్రం జిల్లా అంతాఫ్లూ ప్రాంతంగా కలెక్టరు ప్రకటించారు

శాలలు(వివేకవర్ధనీక కళాశాల,బద్రుకా ఆర్ట్సు, కామర్స్‌కళాశాల, నానక్‌రామ్ భగవాన్‌దాస్ సైన్స్‌కళాశాల) కూడా యీతరగతులను నడుపుతాయి ఈతరగతుల్లో చదివేవిద్యార్థులు 1957 సెప్టెంబరునెలలో జరిగే అనుబంధ పరీక్షకుగాని లేక 1958 ఏప్రిల్ లోజరిగే పరీక్షకుగానికూర్చొన్నదానికి వీలుంటుంది ఒకవేళ వారు పరీక్షలో కృతార్థులైతే మరుసటి సంవత్సరం మూడుసంవత్సరాల డిగ్రీ కోర్సులో రెండవ సంవత్సరంలో చేరడానికి అర్హులవుతారు

ఈ ప్రాంతానికి బదిలీ చేయబడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల పిల్లలు, ఒకవేళవారు ఆంధ్ర విశ్వవిద్యాలయానికి లేదా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి అనుబంధంగా వున్న ఏదైనా కళాశాలలో మొదటి సంవత్సరాల కాలేజీ పరీక్షలో ఉత్తీర్ణులైనట్లయితే ఈ తరగతిలో ప్రవేశానికిఅర్హులు వారు 1958ఏప్రిల్ లో జరుగు ఉస్మానియా విశ్వవిద్యాలయపు ఎరీక్షకు ఉస్మానియా విశ్వవిద్యాలయపు పార్యప్రణాళిక పుస్తకాలను అనుసరించి కూర్చోవలసి వుంటుంది

హైద్రాబాదుకు బదిలీ చేయబడిన ప్రభుత్వోద్యోగుల పిల్లలు, ఒకవేళ వారు ఆంధ్ర లేదా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయపు ఇంటర్మీడియేటు పరీక్షలో తప్పినట్లయితే నారాయణగూడలోని న్యూసైన్స్ కళాశాలలో వారికొరకు ప్రత్యేక బోధన నడుపాయాలు ప్రయోగశాల నడుపాయాలు కల్పించబడుతాయి వారు తమపాఠ్యపుస్తకాలను అనుసరించి పై విశ్వవిద్యాలయాల ఇంటర్మీడియేటు పరీక్షకు అభ్యర్థులుగా కూర్చోవలసి వుంటుంది, [illegible] తెలుస్తున్నది

సల్లగొండ తాలూకా పంచాయితీ ఎన్నికలు

హైద్రాబాదు, జూన్ 18

నల్లగొండ తాలూకాలో రిగువ ఉదాహరించబడిన 65 గ్రామాలలో పంచాయితీ ఎన్నికలు జరుగనున్నవి,

పెరక కొండారం, ఇటుకులపాడు నిరసనపట్ల, కొరత కల్లు బ్రాహ్మణ, వెల్లకుల, నీరాడ, చేరుమాటు, అప్పాజీపేట, చెరుకుపల్లి, కొంపల్లి, జనగామ వాయిన్‌పల్లి, తేరటపల్లి, కస్తల, ఎడులూరు, దగనేవపల్లి, చెరువు అన్నారం పాకాడ, గుడివాడ, నకిరెకల్లు, ఇండ్లూరు, రేగట్ల, పొంగాడ, తొండలవాయి, పాజూరు, సర్వారం భీమారం, గడ్డంవారిఎడపల్లి, ఆకారం మామిడియాల కంగాళ, మంగళపల్లి, రాజాపేట, చందూరు, పాలవెల, నేరమట్ల, పగిడిమర్రి, తాడ్ల వెల్లమల, బంగారిగడ్డ, అన్నెపర్తి, బొల్లేపల్లి లనపాముల, నెమ్మాని, వాణిపాకల తాటికల్, తుంగతుర్తి, కొప్పోలు, ఊర్మడల, ముసికుంట్ల, పుట్లపాక, కాంచనపల్లి, సూరవరం, చందనపల్లి, మానిమడ్డ, జంగంరెడ్డిగూడ, పుల్లెమల మానిమడ్డ, కాసనగోడ్, ముషంపల్లి, భీరనబండ, చెర్లపల్లి, చీకటిమామిడి, నాలిపలుపుల, గుజ్జ, నెలమకన్న

ఈ గ్రామాలలోని పంచాయితీ బోర్డులకు మొత్తం 670మందిసభ్యులు ఎన్నుకొనబడుతారు అందులో 128 స్థానాలు షెడ్యూలు తరగతులు, షెడ్యూలుజాతులకొరకు కేటాయించబడినవి నియోజకవర్గాల కేటాయింపు వ్యవహారాలు పూర్తి చేయబడినవి వాటిని గురించిన సమాచారం గ్రామాలలో ప్రకటింపబడింది కూడా యీ గ్రామాలన్నీ 252 నియోజక వర్గాలుగా విభజింపబడినవి ఎన్నికల నిర్వహణకై యీ క్రింది కార్యక్రమం యేర్పాటు చేయబడింది

రిటర్నింగ్ ఆఫీసరు కార్యాలయంలో నామినేషన్‌లు దాఖలుచేయుటకు చివరిరోజు 24-6-57 ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు, నామినేషన్‌ల పరిశీలన 25-6-57 సాయంత్రం 3 గంటలనుండి ఉపసంహరణకు తుదిగడువు 28-6-57 సాయంత్రం 3 గంటల వరకు, అభ్యర్థులకు చిహ్నాలకేటాయింపు 28 6-57 సాయంత్రం 3 గంటల అనంతరం, అవసరమయితే పోలింగ్ అయ్యే తేదీ 14-7-57 న, ఆతరువాత పోటీలు ఉన్నట్లయితే గ్రామాలవారీగా పోలింగ్ జరిగే తేదీలు తరువాత ప్రకటింప బడుతవి

నామినేషన్‌లు దాఖలు చేయుటకు చివరితేదీ 25-6-57 తాసిల్దారు, ల్యాండు రికార్డుఅసిస్టెంటు, రెవిన్యూ నాయబ్ తాసీల్దారు, భూ సంస్కరణల నాయబ్ తాసీల్దారు, ఈనలుగురు పంచాయితీ ఎన్నికలు నిర్వహించటానికి రిటర్నింగ్ అధికారులుగా నియమితులయినారు ఎన్నికల కార్యక్రమంలో రిటర్నింగ్ ఆఫీసర్‌లకు సహాయము చేయటానికి ఇంకా నలుగురు ఆఫీసర్‌లు కూడా నియమించబడినారు

పోటీ ఉన్నట్లయితే 14-7-57 న జరిగే పోలింగులో 52,290 మంది ఓటర్లు పాల్గొంటారు

ఆంధ్రప్రదేశ్ భీమా ఏజంట్ల సంఘము

సెప్టెంబరులో రజతోత్సవాలు

విజయవాడ, జూన్ 19

విజయవాడ దివ్యజ్ఞాన సమాజ మందిరములో ఆంధ్రప్రదేశ్ భీమా ఏజంట్ల సంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశము 15వ తేదీన జరిగి యీ దిగువ తీర్మానములు గావించబడినవి

రాబోవు ఆగస్టు మాసములో జరుపుటకు నిశ్చయించుకొన్న జీవిత భీమా వారోత్సవములను, యీ సంఘము రజతోత్సవాలతోపాటు 1957 సం॥ము సెప్టెంబరు నెల 24 తారీఖు నుండి 30 తారీఖు ఆఖరువరకు జరుపుటకున్నూ, యీ భీమాసప్తాహంలో 13వ ఆంధ్రప్రదేశ్ భీమా ఏజంట్లమహాసభను గూడా జరుపుట13వ ఏజంట్ల మహాసభకై శ్రీసూరంపూడి కనకరాజు పంతులు మొదలగు 26 గురు సభ్యులతోగూడి ఏర్పాటైన ఆహ్వాన సంఘమునకు శ్రీమతి డాక్టరు కె అచ్చమాంబ ఎం పి ని అధ్యక్షురాలుగా ఎన్నుకొన్నారు

ఆహ్వానసంఘ సభ్యత్వపు రుసుము రు 15/-లుగను, మహాసభ ప్రతినిధి రుసుము రు 5/-లుగను నిర్ణయించడమైనది

డైరెక్టర్స్ దిగుమతి ఆవశ్యకాని నిర్ణయం

హైద్రాబాద్, జూన్ 19

ఆమ్లాయిపన్న విధించబడుతున్న పద్ధతిపట్ల నిరసనపూర్వకంగా డైరెక్టర్స్ అసోసియేషన్ వారు ఉభయ నగరాలకు డైరెక్టర్స్‌ను దిగుమతి చేసుకోడం ఆపివేయాలని నిశ్చయించారు ఈవర్తకులు త్వరలో అధికారులనుకలిసి తమ కష్టనష్టాలు వివరిస్తారు

భారతనౌకాదళం

ఆర్టిఫిషల్ అప్రెంటిస్‌ల రిక్రూట్‌మెంట్

హైద్రాబాద్, జూన్ 18

ఆర్టిఫిషర్ అప్రెంటిస్‌లకు ప్రవేశపరీక్ష సికింద్రాబాదులోని 219 క్లబ్ రోడ్‌లోగల బ్రాంచి రిక్రూటింగ్ కార్యాలయంలో జూన్ 24 వ తేదీ నుండి జులై 14 వ తేదీ మధ్యకాలములో జరుగుతుంది వయస్సు 15 సంవత్సరములన్నర నుండి 17 న్నర సంవత్సరాలు విద్యార్హత మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణత నాలుగుసంవత్సరాల శిక్షణకాలంలో వేతనము రు 62 నుండి 77 వరకు ఉంటుంది శిక్షణ పూర్తియైన తర్వాత వేతనం రు 106 50 నుండి రు 288 వరకు ఉంటుంది వేతనంకాక ఆర్టిఫిషర్ అప్రెంటిస్‌లకు ఉచితంగా భోజనపదార్థాలు, దుస్తులు, నివాస వసతి, వైద్య చికిత్స ఏర్పాట్లు చేయబడుతవి అప్రెంటిస్‌లుగా చేరదలచుకున్న అభ్యర్థులు దరఖాస్తులు పంపుకోవచ్చు, లేదాపైన పేర్కొనబడిన కార్యాలయములో గల అసిస్టెంటు రిక్రూటింగ్ అధికారిని కలసుకొని మాట్లాడవచ్చు

డెన్మార్క్‌లో భారత ప్రధాని పర్యటన పూర్తి

కోపన్‌హేగన్, జూన్ 18

భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ డెన్మార్క్ పర్యటన నిన్నటితో పూర్తిఅయినది. నిన్న సాయంత్రం కోపన్‌హేగన్ సిటీహాలులో నెహ్రూ గౌరవార్థం సన్మానం జరుపబడినది

మేయర్ పిగ్వార్డ్ హెర్‌బరో ప్రధాని నెహ్రూను ఆహ్వానిస్తూ శతాబ్దాల చరిత్రగల నాగరికతా సంస్కృతులుగల దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మహాపురుషుడని వర్ణించారు మీ దేశం జరుపుతున్న అభివృద్ధికృషికి మా సానుభూతికలదని ఉభయ దేశాలు స్నేహపూర్వకంగా సహకరించుకొంటున్నవని పేర్కొన్నారు నెహ్రూ మేయర్‌కు కృతజ్ఞతల తెలిపారు సిటీహాలులోని విజిటర్స్ బుక్‌లో సంతకంచేసిన తర్వాత తమ హోటల్‌కు వెళ్లారు అక్కడ డేనిష్ ప్రధాని నెహ్రూకు 1660 కాలపు డెన్మార్క్ పటాన్ని బహూకరించారు

సదరన్ జోన్ జీవిత భీమా ఏజంట్లు

రాజమండ్రి, జూన్ 19

రాజమండ్రి ఇన్సీనుపేట - కోఆపరేటివు సెంట్రల్ బ్యాంకి ఆవరణలో 11 వ తేదీన శ్రీకాసరబాబా నారాయణస్వామి ఆధిపత్యమున సమావేశమయిన సదరన్ జోను జీవిత భీమా ఏజంట్లు సంఘ స్థలో శ్రీకేసాప్రగడ లక్ష్మీనరసింహం జీవిత భీమావ్యాపారం జాతీయం నేసినప్పటి నుండియు భీమాకార్పొరేషనువారు జీవిత భీమా ఏజంట్లను,ఎంతనిర్లక్ష్యభావంతో చూచుచున్నారో వివరించారు కార్పొరేషను వారు నిర్ణయించిన కమీషను రేట్లు నిబంధనావళి ప్రకారము సాలుసరి ప్రీమియముల వసూలుతో సహా-ఒక లక్ష 25 వేలు భీమా వ్యాపారము సేకరించిన భీమా ఏజంటుకు కార్పొరేషను సిబ్బందిలోని- నాల్గవక్లాసు సభ్యుని కనీసవేతనమైనను, భీమా ఏజంట్లకు కిట్టదని ఆయన చెప్పారు

ఈ దుస్థితికి ఏజంట్లలో ఐక్యతలేకపోవుటయే ముఖ్యకారణమనిచెప్పుచు ఐక్యతతో హక్కులకొరకు పోరాడినగాని జయముచేకూరదు కావున సదరన్ జోను జీవిత భీమా ఏజంట్ల సంఘము, రాజమండ్రిలో ప్రతి ఏజంటు సాలు 1 కి ఆరు రూపాయలుమాత్రము మణియార్డరు ద్వారా చెల్లించి సభ్యులుగాచేరి సంఘంను బలపరచివేయూత నొసంగుడని ఆయన ఉద్ఘాటించిరి.

ఈసందర్భమున భీమా వ్యాపారము ప్రయివేటు యాజమాన్యమున వున్నప్పుడు సుమారు 50 సం॥ లు పోరాడిన పిమ్మట 1950 చట్ట సవరణ రీత్యా ఏజంట్ల కుటుంబములకు చెందవలసిన వారసత్వపు హక్కు కూడా యీ భీమా కార్పొరేషనువారు తీసివేయుటలో కార్పొరేషను ఏజంట్లకు-ఎంత ప్రోత్సాహము, ఎంత ప్రోద్బలము, ఎంత రక్షణ కలుగచేయుచున్నారో విశదమగుచున్నదని ఆయన పేర్కొనిరి

సంఘ సెక్రటరీ ఎ ఎస్ ఎన్ మూర్తి బి ఏ అభివందనములతో సభ సమాప్తమయ్యెను

ఇండియాలోని పోలిస్ రాయబారి

న్యూఢిల్లీ, జూన్ 19

ఇండియాలోని పోలిస్ అసాధారణ ప్లీనిపొటెన్షియరీ రాయబారిగా డా॥ జూలియస్ కాట్జ్‌సూచే నియమింపబడినట్లు విదేశాంగశాఖ ఒక ప్రకటనద్వారా వెల్లడించింది.

సోమవారంనాటి దోపిడీ దొంగలు నల్గురి అరెస్టు

7800 రూపాయల స్వాధీనం

బొంబాయి, జూన్ 19

సోమవారంనాడు పట్టపగలు ఏరిమిల్క్‌కాలనీ వాన్‌మీదపడి డ్రైవరునుచంపి, వాచ్‌మన్‌ను హత్యచేసిరు 14800 లను దోపిడీచేసి పరారీ అయిన ఏడుగురు సాయుధచోరుల్లో నలుగురిని బొంబాయి పోలీసులు అరెస్టుచేశారు

దొంగిలించబడిన ధనంలోరు 7800 పోలీసులకు చిక్కింది వాళ్ళువాడిన రివాల్వరుకూడా పట్టుపడింది మిగిలిన ముగ్గురు దొంగలకోసం పోలీసులు గాలిస్తున్నారు

జర్నలిస్టు గౌరవార్థం విందులు

తాడేపల్లిగూడెం, జూన్ 19

హైద్రాబాద్‌నుండి ప్రయివేటు పనిపై యిటీవల యిక్కడికి వచ్చిన "గోలకొండ పత్రిక" సహాయ సంపాదకుడు శ్రీ కె తాతారావు గౌరవార్థం శ్రీ కె వి సాంబశివరావు చక్కని విందును ఏర్పాటు చేశారు పట్టణ ప్రముఖులు, స్థానిక పత్రికా విలేఖరులు హాజరైననారిలో కలరు

జీవిత భీమా కార్పొరేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ జె పురుషోత్తం, వాణిజ్య ప్రముఖుడు శ్రీ చల్లంచర్ల గున్నేశ్వరరావు, శ్రీ డి సుదర్శనరావు (ఏలూరు), శ్రీ పిల్లా అచ్చిరాజు (రాజమండ్రి) ప్రభృతులు కూడ శ్రీ తాతారావు గౌరవార్థం విందులు ఏర్పాటు చేశారు ఏలూరు, విజయవాడలలో కూడ యిట్టి విందులు జరిగినవి కామవరపుకోట పంచాయితీ బోర్డు అధ్యక్షుడు శ్రీమానేపల్లి సత్యనారాయణమూర్తి, శ్రీ రామారావు (శీతంపేట), శ్రీరాజు (కాచిపాడు), శ్రీ శీతాల గవరయ్య (భీమడోలు) కూడ విందులు జరిపారు

ఉస్మానియా యూనివర్సిటీ కాలేజీలు

జూలై 1వతేదీన చేర్చుకొనబడిన వారి జాబితాల ప్రకటన

హైద్రాద్, జూన్ 19

హైద్రాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలో పడిశెజ్వరం క్రమంగా ఎక్కువవుతున్న కారణంగా, విశ్వవిద్యాలయపు కళాశాలలు, అనుబంధ కళాశాలలు కూడా, ఇంతకుముందు ప్రకటింపబడినట్లు జూన్ 21వ తేదీన గాక జూలై 1న తెరువబడునీ

ప్రియూనివర్సిటీ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరించే తుది తేది జూన్ 21, ఇతర తరగతులకు జూన్ 25 అని ఇదివరకు ప్రకటితమైన తేదీలలో మార్పేమీ లేదు

తమకు ప్రవేశం లభించిందా లేదా అని కనుక్కోదలచిన విద్యార్థులుకళాశాలకు ఇందునిమిత్తం వెళ్లవలదని సలహా ఇవ్వబడుతున్నది వివిధ కళాశాలల్లో ప్రవేశం మంజూరు చేయబడిన విద్యార్థుల జాబితా జూలై 3వ తేదీ తరువాత మాత్రమే ప్రకటింపబడుతుంది, పోస్టు బిళ్ళలుగల కవర్లు పంపిన అభ్యర్థులకు, వారి దరఖాస్తు ఆమోదించబడిన విషయం, పోస్టుద్వారానే తెలియ జేయబడుతుంది

మూసీ ప్రాజక్టుకు 25న పారంభోత్సవం

హైద్రాబాద్, జూన్ 19

ప్లానింగు మంత్రి శ్రీ వి బి రాజు జూన్25వ తేదీన మూసీప్రాజక్టుకుపారంభోత్సవంచేస్తారు అసలు ఈప్రాజక్టు నేడే ప్రారంభించ బడవలసింది, కాని ఈ పారంభోత్సవం వాయిదా పడింది శ్రీరాజు జూన్ 28న నర్సంపేట జిల్లాకుకు పారంభోత్సవం చేస్తారు.

కొత్త ప్రదేశ్ కాంగ్రెసు నియమావళి

ముసాయిదా ప్రతి పరిశీలనకు నేడే పి సి సి ల కార్యవర్గాల సంయుక్త సమావేశం

హైద్రాబాద్, జూన్ 19

అఖిల భారత కాంగ్రెసు కమిటీ నిబంధనావళిలో ప్రతిపాదించబడిన మార్పులు, విస్తృత ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు సంఘ ముసాయిదా నియమావళి పరిశీలించడానికై ఆంధ్ర హైద్రాబాద్ ప్రదేశ్ కాంగ్రెసు సంఘాల కార్యవర్గాల సంయుక్త సమావేశం రేపు 20 వ తేదీన జరుగుతుంది

కార్య వర్గ సభ్యులేగాక జిల్లా కాంగ్రెసు సంఘాల అధ్యక్షులు, ప్రముఖ కాంగ్రెసు వాదులు ఈ సమావేశంలో పాల్గొనడానికై ఆహ్వానించబడినారు

(యు పి ఐ.)

ఫిన్లండ్‌లో నెహ్రూ పర్యటన

హెల్సింకి, జూన్ 19

భారత ప్రధాని నెహ్రూ సిర్కాలియస్ కంపెనీవారి పేపర్ మరియు సెల్యులోజ్ మిల్లుల సందర్శనకు సెంట్రల్ ఫిన్లండ్‌లోని మీనట్టాకు రేపు విమానంలో బయలుదేరి వెడుతారు

ఫిన్లండ్ రాజధానికి ఉత్తర దిశగా 120 మైళ్ళ దూరంలోగల ఆ పట్టణం చక్కని సరస్సులు, అటవీ దృశ్యాలను కలిగి ఉంది

ఫిన్లండ్ ప్రజలు నిపుణులుగా పరిగణించబడే ఈ పరిశ్రమను చూడాలని శ్రీ నెహ్రూ కోరినందున ఆ పర్యటన ఏర్పాటు చేయబడుతున్నది హెల్సింకి విశ్వవిద్యాలయ ఫాక్టరీ ప్రొఫెసర్ ఐనూ సారీ ఆయన వెంట ఉంటారు

భారత దేశంలోని పంజాబ్ రాష్ట్రములో ఆటవిక పరిశ్రమను నెలకొల్పే అవకాశాల్ని నలుగురు ఫిన్లండ్ నిపుణులు పరిశీలించడానికి అవకాశమిచ్చే ఒప్పందంపై భారత, ఫిన్లండ్ దేశాల ప్రతినిధులు ఈ నెల ప్రారంభంలో సంతకాలుంచారు

ఆ రోజు కంపెనీ డైరెక్టర్లతో విందు గుడిచిన తర్వాత శ్రీ నెహ్రూ విమానంలో హెల్సింకికి తిరిగివచ్చి స్థానిక కాలమానం 1800 గంటలకు విలేఖరుల సమావేశంలో పాల్గొంటారు సాయింత్రం ఫిన్లండులోని భారతమంత్రి ఇంద్రసేన్ చోప్రా విందుచేస్తారు

సైనికులలో 'ఫ్లూ' వ్యాప్తి

కొత్తగా నగరంలో 110 మందికి వ్యాధి

హైద్రాబాద్, జూన్ 19

సికింద్రాబాద్ ప్రాంతంలోని బొల్లారం,తిరుమలగిరిలలో గల సైనిక యూనిట్లలో ఇన్‌ఫ్లూ యెంజా వ్యాధి పెరిగింది సుమారు 800మందికి వ్యాధి సోకింది ఈ వ్యాధి నిరోధానికి సైనికాధికారులు విస్తృత చర్యల్ని గైకొంటున్నారు ఫ్లూరోగులకు ఆసుపత్రులలో ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయబడినవి

కవాడిగూడలోవ్యాధి

కవాడీ గూడ ప్రాంతంలో నిన్న రి మంది ఫ్లూవ్యాధి నోకి ఆసుపత్రిలో చేరారు హుసేన్ సాగర్ టాంక్ బండ్ సమీపంలో గుడిసెలలో నివసించే వారికి ఎక్కువగా ఈ వ్యాధి సోకింది, నిన్న కవాడీ గూడలో ఒక 20 సంవత్సరాల యువకుడు మశూచి వచ్చి చనిపోయాడు

డాక్టర్లకు ఉచిత మందుల సరఫరా

ఫ్లూవ్యాధి చికిత్సకుగాను కొందరు ప్రయివేటు డాక్టర్లకు హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఎ సి పి ఫాడర్ లాటి మందుల్ని ఉచితంగా సరఫరా చేయాలని మునిసిపల్ హెల్తు ఆఫీసర్ డా॥ సి ఆర్ నాయుడు సూచిస్తున్నారు

రేపు కార్పొరేషన్ సమావేశంలో ఈసూచన ఆమోదించబడితే భారత వైద్యమండలి వైద్యుల జాబితాను సరఫరా చేయవచ్చు

కొత్తగా 110 మందికి ఫ్లూ

నేరు కొత్తగా 110 మంది ఫ్లూ రోగులు నగరంలోని వివిధ ఆసుపత్రులలో చేర్చుకోబడినారు దీనితో మే 29 నుండి నేటివరకూ 820మంది రోగుల్ని చేర్చుకోడం జరిగిందన్న మాట అందులో 481 మందిని డిశ్చార్జి చేశారు డొమిసియరీ టి బి సర్వీసు యిప్పటికి 9 కేసులకు చికిత్స చేసింది ఇంతవరకూ ఫ్లూ వ్యాధికి హైద్రాబాద్, సికింద్రాబాద్ నగరాలలో ఎవరూ మరణించలేదు.

ఇన్‌ఫ్లూ యెంజా చికిత్స

ఫ్లూ వ్యాధి చికిత్సకై ఆయుర్వేద యూనాని వైద్యవిధానాలకు ప్రత్యేకంగా కొన్ని సూత్రాలు తెలియ [illegible] డం జరిగింది ఆయుర్వేద, యూనాని చికిత్సాలయాలకు ప్రత్యేక సూచనలు పంపబడినవి, దార్శిగాన్ ఆసుపత్రిలో ఫ్లూరోగులకు 20 బెడ్లు ఏర్పరచబడినవి

Edited Printed & Published by N Narottam Reddy MA· Forthe Golkonda Patrikat td atthe Golkonda Press Hyderabad

హైద్రాబాద్ పాలిటెక్నిక్

సివిల్, మెకానికల్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగులలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ఆమోదింపబడిన మూడు సంవత్సరముల డిప్లొమా కోర్సును హైద్రాబాదు పాలిటెక్నిక్ నడుపుతున్నది ఈకోర్సు యొక్క మొదటి సంవత్సరం తరగతిలోప్రవేశంకొరకై లెక్కలు ఐచ్ఛిక విషయంగా తీసుకొని హెచ్ ఎస్ సి, పరీక్షగాని లేదా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంచే పరిగణింపబడి హెచ్ ఎస్ సి తో సమానమైన మరొక పరీక్షలోగాని ఉత్తీర్ణులైవుండి 19 సంవత్సరములలోపు వయస్సులోవున్నట్టి విద్యార్థుల వద్దనుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి

దరఖాస్తులు చేరుటకు ఆఖరు తేది 1957 జులై 10 దరఖాస్తు ఫారాలను నాంపల్లి స్టేషన